ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

Largest Circulated Telugu Dialy Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం *

సంపుటి : 12 సంచిక 188 * సికిందరాబాద్ 11—4—1972 మంగళవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-88	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం. ప్ర.)

వివాహాలకు
నిత్యవాడకములకు
మంచి సూటింగులు
ఎస్. హెచ్. దయాల్స్
టింక్ రోడ్ (దయాల్స్ ఎదుట) హైదరాబాద్
(Khan & Sons)

112638

దక్షిణ ఇరాన్‌లో భూకంపంవల్ల వేలాదిమంది మరణం

అనేక పట్టణాలకు తీవ్ర నష్టం : ఐదువందలు గృహాలు ధ్వంసం

సహాయ చర్యలకోసం ఆహారపదార్థాలు, వైద్యబృందాలు హుటాహుటిన తరలింపు

టెహరాన్, ఏప్రిల్ 10 (ఎ.పి.,ఎ.ఎఫ్.పి.)

దక్షిణ ఇరాన్‌లో నేడు తీవ్రమైన భూకంపం సంభవించి వేలాది మంది మృతి చెందారు.

మృతులసంఖ్య 3 వేల వరకు ఉన్నట్టు ప్రాంతీయ అధికారులు చెప్పారు. అయితే ఈ సంఖ్య ఇంకా పెరగవచ్చునని భావిస్తున్నారు.

మృతి చెందినవారిలో అధిక సంఖ్యాకులు స్త్రీలు, పిల్లలు.

మృతుల సంఖ్య 10 నుండి 15వేల వరకు ఉండవచ్చునని మొదట్లో అనధికార అంచనాలవల్ల తెలిసింది.

ఐదు వందల ఒక పంతు ఇళ్లు ధ్వంసమయిపోయాయని భూకంపానికిగురైన ప్రాంతాన్ని విమానం ద్వారా సందర్శించి వచ్చిన వర్షరాష్ట్ర గవర్నర్ విరోజ్ తెలియజేశారు.

భారతకాలమానం ప్రకారం ఈ భూకంపం ఉదయం 7-28 గంటలకు సంభవించింది. ఇరాన్‌లో సంభవించిన తీవ్రమైన భూకంపాలలో ఇదొకటని చెబుతున్నారు. 1957లో భూర్జు ఇరాన్‌లో సంభవించిన భూకంపం గురించి ఇంతే తీవ్రతగలదని విరోజ్ తెలిపారు.

అప్పుడు 10వేలమందికిపైగా మృతిచెందారు.

అయితే నేడు భూకంపం సంభవించిన ప్రాంతంలో జనాభా తక్కువేనని ఆయన తెలిపారు.

ఈ భూకంపకేంద్రస్థానం జాగ్రోస్ కొండలలోని పిర్, హర్దన్ గ్రామాలసమీపంలో ఉన్నదని ఆ ప్రాంతంలో భారీ నష్టం సంభవించినదని విరోజ్ చెప్పారు.

ఖుహరూమ్, ఫిరూజాబాద్ పట్టణాలలో భవనాలకు బాగా నష్టం వాటిల్లినది.

ఫిరూజాబాద్‌కు 70కిలోమీటర్ల దూరంలో గల ఫిరతీ పట్టణంలోను, భూప్రకంపనం కేంద్రస్థానానికి 300 కిలోమీటర్ల దూరంలో గల రేవుపట్టణం బందర్ అబ్బాస్‌లోనుకు నష్టం సంభవించింది.

ఫిరూజాబాద్‌లో గాయపడినవారిని తరలించడానికి ఉపయోగించారు. ఫిరూజాబాద్‌లో సుమారు వంద సంఖ్యాకులు స్త్రీలు పిల్లలు తుపాకులతో కాల్పులు జరిపారు. భూకంపం సంభవించే సమయానికి వరుసలకు వెళ్లిపోయారు.

కొండ ప్రాంతాలలో పనులకు వెళ్లిన రైతులు భూకంపాన్ని గమనించి గ్రామాలకు తిరిగి వచ్చేసరికి, వారి కుటుంబాలు నక్కుపంతా కూలిపోయిన ఇళ్లక్రింద పడి ఉన్నారు.

పురుషులు వారిపిల్లలపేర్లు దీనున్నట్లు చూసినవారు చెప్పారు. గాయపడిన స్త్రీలు పిల్లలు హాహాకారాలు చేస్తున్నట్లు వారు తెలిపారు.

అనేకమంది రైతులు తమ కుటుంబసభ్యులు యావన్మందినీ కోల్పోయినట్లు వినున్నారు.

భూకంపానికిగురైన ప్రాంతానికి ఆహార పదార్థాలను తాత్కాలికంగా గుడారాలు ఏర్పాటుచేసే సామగ్రిని, వైద్య బృందాలను హుటాహుటిన తరలించారు.

ఇరాన్‌లో 1962లో వాయవ్య ప్రాంతములో సంభవించిన భూకంపంలో 10 వేల మంది, 1960లో దక్షిణ ప్రాంతంలో సంభవించిన భూకంపంలో 2,600 మంది మృతి చెందారు.

సరైన అభ్యర్థుల ఎంపిక చేయకపోవడమే ఓటమికి కారణం

బెజవాడ పావిరెడి వ్యాఖ్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 10

ఇటీవల రాజ్యసభకు ఇండిపెండెంటు అభ్యర్థిగా ఎన్నికైన శ్రీ బెజవాడ పావిరెడ్డి ఒక ప్రకటనచేస్తూ కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోవడానికి కారణం సరైన అభ్యర్థులను ఎంపిక చేయకపోవడమేనని అన్నారు.

శ్రీ పావిరెడ్డి ప్రతికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ నిష్పాక్షికమైన విచారణలో అనేక విషయాలు బయటపడగలవని అన్నారు.

ఇండిపెండెంట్ అభ్యర్థుల సహాయాన్ని అధికార కాంగ్రెస్ కోరినప్పుడు ఇండిపెండెంట్ అభ్యర్థి కాంగ్రెస్ సభ్యుల సహకారం కోరడంలో తప్పేమీలేదనిఆయన అన్నారు.

ఎన్నికలలో, యుద్ధంలో అంతా న్యాయమేననే, సిద్ధాంతాలు సూత్రాలు కేవలం అర్థరహితమైనవని ఆయన అన్నారు.

"అతిరథుల్ల పరోక్షం ప్రకారం పోటు కోసేవద్దతని సాక్షాత్తు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పార్టీలోనికి చేర్చినప్పుడు ఎం ఎల్ ఏలను పార్టీ వ్యతిరేకంగా పోటుచేసారని దుయ్యబట్టడమెందుకానిఅయినప్పటికీ వారు

ఇజ్రాయిల్ చర్యకు రాజకీయ కక్ష కారణమని విమర్శ

పి. సి. సి. వ్యవహారాలపై దర్యాప్తు జరిపించాలని వెంకటరామరెడ్డి ప్రకటన

హైదరాబాద్ ఏప్రిల్ 10 (పిటిఐ)

గతవారం రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల సందర్భంగావారి వ్యతిరేకచర్యల కారణంగా పి సి సి అధ్యక్షుడు సస్పెండ్ చేసిన 14 మందిలో ఒకరైన శ్రీ ఎస్ వెంకటరామరెడ్డి ఎం ఎల్ సి నేడొక ప్రతికా ప్రకటనలోనూ పి సి సి అధ్యక్షుని చర్య వ్యక్తిగత రాజకీయకక్షలను దృష్టిలో పెట్టుకొని వివేకరహితంగా ఇర్రవిచ్చినతీరులో తీసుకున్న చర్య అని వ్యాఖ్యానించారు.

న్యాయదృష్టి నిష్పాక్షికత సమ్మతియం ఉంటే పార్టీ వ్యతిరేకచర్యలకు కారణాలు అందుకుబాధ్యులైన వ్యక్తులుఎవరో దర్యాప్తు జరిపించవలసిందని ఆయన అన్నారు.

ఏ కారణం లేకుండా కొందరు వ్యక్తులను ఏరివారిమీద క్రమశిక్షణ చర్య తీసుకోవడం దుర్బుద్ధితో కూడుకొన్న విచక్షణాయుత చర్య అని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి కారణంగా అధికారంలో ఉన్న కొందరు కాంగ్రెస్ వాదుల కుటిల రాజకీయాలని అనవసరంగా తనను ఆకుటిలరాజకీయాలకు ఎరవేసారని ఆయన అన్నారు.

కానవానికి ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ అనుచరులు, సన్నిహితులు అను

(మిగతా 2వ పేజీలో)

అస్వస్థులైన పాకిస్తానీ యుద్ధఖైదీలరెండవజట్టు రావల్పిండి చేరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (యు ఎన్.ఐ)

యుద్ధంలో గాయపడి అస్వస్థులైన పాకిస్తానీ యుద్ధ ఖైదీల రెండవ జట్టు నేటి మధ్యాహ్నం రెడ్ క్రాస్ విమానం ఢిల్లీనుండి రావల్పిండి చేరిందని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ధనలక్ష్మి హత్యకేసు నిష్పక్ష దర్యాప్తునకు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 10

మెడికల్ కాలేజి విద్యార్థిని హత్యకేసు విచారణ పోలీసుశాఖ ఉన్నతాధికారులకు అప్పగించాలని కోరుతూ కొందరు శాసన సభ్యులు నేడు ముఖ్యమంత్రి విజ్ఞాపన పత్రం సమర్పించారు.

నాగార్జునసాగర్ కెనాల్స్ (సవరణ) చట్టం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కె వి ఎల్ సుబ్బారావు కుమార్తె ధనలక్ష్మిని మార్చి 27న హైదరాబాద్ మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌లో వరుసబెంచీలుండగా ఎవరో దుండగులు హత్యచేసిన ఉదంతాన్ని వారు ముఖ్యమంత్రికి వివరించి నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుపడానికి సీనియర్ పోలీసు అధికారిని నియమించాలని వారు కోరారు.

విజ్ఞాపనపత్రి మీద సంతకాలు చేసిన వారు: శ్రీ కె రోశయ్య ఎం ఎల్ సి శ్రీ కె. ప్రభాకర్‌రావు ఎం.ఎల్.ఏ. శ్రీ ఎ కోటయ్య ఎం.ఎల్.సి శ్రీ షంషీర్ బేగ్ ఎం ఎల్ సి శ్రీ వి ఏ రామకృష్ణారావు ఎం ఎల్.సి, శ్రీ జి నాగభూషణం ఎం ఎల్ సి శ్రీ ఎం. వెంకటయ్య ఎం ఎల్ ఏ.

రాజ్యసభలో సభ్యుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పి.టి.ఐ)

రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన 19 మంది సభ్యులు నేడు సభలో ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో జీవిత బీమా కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ టి ఎ పాయ్, పార్లమెంటు మాజీ సభ్యులు శ్రీ కృష్ణకాంత్, శ్రీమతి విద్యావతి చతుర్వేది ప్రభృతులు ఉన్నారు.

మైసూరు విధాన పరిషత్తు అధ్యక్షుడుగా ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థిఎన్నిక

బెంగళూరు, ఏప్రిల్ 10 (యు ఎన్ ఐ)

మైసూరు విధానపరిషత్తు అధ్యక్షుడుగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చెందిన శ్రీ ఎస్. డి. గవోంగర్ నేడు ఎన్నికైనారు.

మైసూరు ఒక ఏడాది కితం జి వి హళ్ళికెరె (ప్రతిపక్ష కాంగ్రెస్) మరణించి నప్పటి నుండి విధానపరిషత్తు అధ్యక్ష పదవి ఖాళీగా ఉన్నది.

నాగిరెడ్డి, డి. పి. మరో 21 మందికి నాలుగేళ్ల శిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 10

విప్లవ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి మరి 22 మందికి తటస్థంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్ర పన్నిన నేరానికి నాలుగేసి సంవత్సరాలపాటు కఠిన శిక్ష విధిస్తూ అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ కె వెంకటరమణ నేడు తీర్పు ఇచ్చారు.

అడిషనల్ సెషన్స్ జడ్జి మొత్తం 47 మంది నిందితులను విచారించారు. 24 మందిని విడుదల చేసారు. న్యాయమూర్తి 282 పైపు పేజీలున్న తీర్పును చదివి కోర్టు గది నుండి వెళ్ళిపోవడంతో నిందితులందరూ విప్లవం వర్ధిల్లాలి, చైర్మన్ మావో జిందాబాద్"... అని నినాదాలు చేశారు.

విప్లవ కమ్యూనిస్టుపార్టీకి చెందిన 67 మందిపై కేసు పెట్టగా ప్రాంతీయ కమిటీ నాయకుడు శ్రీ బి చెంకటేశ్వరరావు మరణించారు. 16 మంది పట్టుబడలేదు. స్పెషల్ మేజిస్ట్రేటు ముగురిని విడిచిపెట్టి 47మందిని సెషన్స్ కోర్టు విచారణకు పంపించారు.

చట్టబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని కూలదోయడానికి దోపిడీలు భూముల ఆక్రమణ సాగించడానికి కుట్ర పన్నారన్న నేరారోపణలపై సెషన్స్‌జడ్జి వారికి నాలుగేసి సంవత్సరాలు, మూడేసి మాసాలు కఠిన శిక్షలు విధించారు.

విప్లవకమ్యూనిస్టులు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విశ్వాసం కోల్పోయి హింసామార్గాన్ని అనుసరిస్తున్నారు.

వీరు వధకం ప్రకారం అనేక హత్యలు దోపిడీలు ఇతర నేరాలకు పాల్పడ్డారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగించడానికి ఆయుధాలు మందుగుండుసామగ్రి సేకరించారని ప్రాసిక్యూషన్‌వారు ఆరోపించారు.

వర్గ శత్రువుల్ని కూలదోయడానికి, భూస్వాములను, ధనిక వ్యాపారులను హతమార్చడానికి, దోపిడీలు జరిపివారి ఆస్తిపాస్తులను లూటీలు చేయడానికి, పోలీసు స్టేషన్లమీద ప్రభుత్వోద్యోగులమీద దాడులు జరిపి ప్రభుత్వంపై అసహ్యభావం కల్పించడానికి కుట్రపన్నారని ప్రాసిక్యూషన్ పేర్కొన్నది.

మొత్తం 2-17 లక్షలరూపాయలు దోపిడీ కొన్నారని, 430 ఎకరాల భూమిని యజమానులనుండి అక్రమంగా ఆక్రమించుకొన్నారని 18సార్లు బాంబులు జరిపారని ప్రాసిక్యూషన్‌వారు తెలిపారు.

విప్లవకమ్యూనిస్టులు మొదటిదశలో తమ పార్టీ సిద్ధాంతాలను, మావో సూత్రాలను

(మిగతా 4 వ పేజీలో)

ప్రధాని సూచనకు భుట్టో సమాధానం అందలేదని వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పి టి ఐ.)

తమ ప్రభుత్వాల మధ్య పరస్పర సమావేశం జరగడానికి ముందు ప్రత్యేకదూతల సమావేశం జరగాలని ప్రధాని శ్రీమతి ఇందిర తెలిపిన సూచనకు పాక్ అధ్యక్షుడు భుట్టో అంగీకరించారన్న సమాచారం భారత ప్రభుత్వానికి నేటి ఉదయం వరకు అందలేదు.

విదేశాంగశాఖ సంప్రతింపుల సమావేశంలో విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఈ విషయం వెల్లడించారు.

భుట్టోనుండి నేటి మధ్యాహ్నంవరకు కూడా సమాచారం అందలేదని అభిజ్ఞవర్గాల వల్ల తెలిసింది.

ఈ లక్ష్యసాధనకు భారతదేశం యత్నిస్తున్నదని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

ఉపఖండంలో శాంతిసాధనకు భారతదేశం ఉద్దేశపూర్వకంగా ఒక విధానాన్ని అనుసరిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

సైనికులకు కేటాయింపుల వ్యవహారాలకు ఒకే బోర్డు ఏర్పాటుకు సూచన

నగరంలో చర్చాగోష్ఠి సమాప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 10

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు అన్నింటి నిర్వహణకు రాష్ట్రంలో ఒకే సంక్షేమబోర్డును ఏర్పాటుచేయాలనిపుడు సంక్షేమంపెరండురోజులు జరిగిన గోష్ఠిలో సూచించారు.

సంక్షేమ కార్యక్రమాలను అమలుజరుపడానికి బలమైన పరిపాలనా యంత్రాంగం లేదని ఈ గోష్ఠిలో అభిప్రాయపడారు.

ముఖ్యమంత్రి చైర్మన్‌గా, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి కార్యనిర్వాహక చైర్మన్‌గా రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలనీ, మహిళా, గిరిజన జాత్యాది సంక్షేమ బోర్డులు దీనికి అనుబంధంగా ఉండాలని వీరు సూచించారు.

బోర్డుకు సీనియర్ అధికారి ఒకరు పూర్తికాలపు కార్యదర్శిగా ఉండాలనీ,వివిధ సంక్షేమశాఖలకు చెందిన డైరెక్టరుఖాదులో సభ్యులుగా ఉండాలని గోష్ఠిలో సూచించారు.

సాంఘిక సంక్షేమశాఖతో సంబంధం గలిగి సమితి, జిల్లా స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలను ఈ బోర్డు అమలు పరుచాలనీ కేంద్ర సేవాసంస్థలతో మంచి సంబంధం కలిగి ఉండుండాలని వీరు సూచించారు.

సంక్షేమ కార్యక్రమాల అమలుదాధ్యత సంబంధిత పరిపాలనలను సమీక్షలనుసమీక్షించేయాలనీ, ఆర్థిక సంబంధమైనఅధికారాలు సహా కార్యక్రమాలను అమలుపరిచేందుకు పూర్తి అధికారాలను జిల్లా సంక్షేమ అధికారికి బదిలీచేయాలని గోష్ఠిలో సూచించారు.

పంచాయితీరాజ్ వ్యవస్థ పూర్తిగాఉన్నత వరాలవారి చేతులో ఉన్నదనీ, మొత్తం వ్యవస్థ ముఠాలతగాదాలలో కుళ్ళిఉన్నదనీ అందువల్ల సాంఘిక సంక్షేమ కార్యక్రమాల అమలుపై పూర్తిగా ఆధారపడ రాదనికూడా ఈ గోష్ఠి సిఫార్సు చేసింది.

బలహీనవరాలకు గృహవసతి కల్పించాలని గృహనిర్మాణసంస్థ అధ్యయన నిర్మించినగృహాలలో 15శాతం వెనుకబడిన వర్గాలవారికి కేటాయించాలని వీరు సూచించారు.

వెనుకబడినవర్గాలకుగృహవసతి కల్పించేందుకు ప్రత్యేక కాలోనీలను ఏర్పాటు చేయాలని కూడా సూచించారు.

వివాదగ్రస్తమైన భూములను భూమిలేని పేదలకు పట్టాత్వం పంచాలనీ, అదివారు ఇతరులకు చెందనీయకుండా జాగ్రత్త వహించాలని కూడా గోష్ఠిలో

(మిగతా 2 వ పేజీలో)

యు. పి. ఎస్. సి. అభ్యర్థుల వయస్సు పరిమితి హెచ్చింపు

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 (యు ఎన్ ఐ, పి. టి ఐ.)

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల వయఃపరిమితిని 24నుండి 26 సంవత్సరాలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. హోంశాఖ సహాయమంత్రి శ్రీ రామ్‌నిహాస్ మిర్ధా లోక్‌సభలో నేడు విషయం వెల్లడించారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు, ఇంటర్వ్యూలు, హిందీలోను, ప్రాంతీయ భాషలలోను నిర్వహించాలని ప్రభుత్వం గెజెట్టు నిర్ణయాన్ని ఆయన వివరించారు.

సదీజిలాలు జాతీయ సంపదగా గుర్తించాలని రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (యు ఎన్ ఐ)

దేశప్రజల సంక్షేమ సాధనలో రాష్ట్రాలన్నీ భాగస్వాములేనివే భావన మాత్రమే రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదాలనుగానీ నదీజలాలను గూర్చిన వివాదాలనుగాని విరక్తిరించగలుతుందనీ రాష్ట్రపతి వి వి గిరి పేర్కొన్నారు.

వివిధ రాష్ట్రాలూ ఒక విడిగాగా భావించినప్పుడు ఈ వివాదాలు ఇలా కొనసాగుతూనే ఉంటాయనీ రాష్ట్రపతి వి. వి గిరి పేర్కొన్నారు.

వేడిక్కిన వండిట్ గోవిందవల్లభ్‌పంత్ స్మారకోపన్యాస కార్యక్రమంలో రాష్ట్రపతి వి వి గిరి ప్రధమోపన్యాసంలోనూ పైవిషయం చెప్పారు.

దేశంలోని వివిధ నదులలో ప్రవహించే జలాలన్నీ జాతీయసంపదగాఅన్నిరాష్ట్రాలు పరిగణించవలసిన తరుణం ఇప్పుడు ఏర్పడింది.

(మిగతా 2వ పేజీలో)

దొంగిలించబడిన ఆరు లాండాసిడర్ కార్లను నగర క్రైంబ్రాంచి సి. ఐ. డి. పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకున్నారు. ఎడమ నుండి కుడికి: మాజీ డిప్యూటీ పోలీసుకమీషనర్ శ్రీ వి. వి రంగయ్య నాయుడు; డిప్యూటీ పోలీసు కమీషనర్ శ్రీ ఐ వుల్లన్న, అసిస్టెంటు కమీషనర్లు శ్రీయుతులు ఎస్. వి. నరసింహ, మల్లారెడ్డి. (వార్తా 6వ పేజీలో)

రు. 20 లక్షల బహుమతులు
ఉగాది బంపర్ డ్రా
మైసూరు స్టేట్ లాటరీ
మొత్తం బహుమతులు 13388
రు. 5,00,000 బంపర్ బహుమతి ఒక్కటే (5 సిరీసులకు కలిపి)
డ్రా తేది 16-4-1972
రు 1/- మాత్రమే

5	మొదటి బహుమతులు	ఒక్కొక్కటి రు. 1,00,000
5	రెండవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 50,000
5	మూడవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 10,000
5	నాల్గవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 5,000
25	ఐదవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 1,000
250	ఆరవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 500
2500	ఏడవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 100
5000	ఎనిమిదవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 50

మావి కన్సోలేషన్ బహుమతులుకూడా ఉన్నాయ్!
కండ్లు చెదిరే నగదు బహుమతులే కాకుండా, అపూర్వమైన కన్సోలేషన్ బహుమతులు, బంపర్ బహుమతికీ,ప్రతి సీరీసులోని మొదటి ఏడు బహుమతుల ముందు, వెనుకటముందు అంతెలకు వున్నాయ్!
మిని రిఫ్రిజిరేటరు రేడియోలు ట్రాన్సిస్టర్లు మిక్సర్స్
పోర్ సెలింగ్ ఏజెంట్లు:
మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్,
(లాటరీ విభాగం) 'హరినివాస్', 38, కన్నింగ్‌హామ్ రోడ్,
బెంగుళూరు-1 టెలిఫోన్: 26713
బ్రాంచీలు: బొంబాయి ● న్యూఢిల్లీ ● మద్రాసు
mss/msi 205 TEL

పంచాంగం

మంగళవారం, ఏప్రిల్ 11

స్వస్తి శ్రీ చాంద్రమాన వికారినామ సంవత్సర చైత్ర కృష్ణ ద్వాదశి మధ్యాహ్నం గం. 12-28 నిఃలవరకు, తదుపరి త్రయోదశి శతభిషం ఉదయం గం 9-7 నిఃల వరకు. తర్వాత పూర్వా భద్రం వర్జ్యం మధ్యాహ్నం 2-55 నిఃల నుండి గం, 4-22 నిఃల వరకు

ఉదయ మధ్యాహ్న సమయములు ఏకాంత ప్రయత్నములకూ శుభముకాదు ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నము స్కాలర్షిప్, బహిరంగ సభలు, క్రీడారంగ సంబంధ విషయములు, గృహప్రవేశ యందు మార్పులు శుభఫలితములనియ శాస్త్రం

సాయంకాలము వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూముల కొనుగోలు చేయుటకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్కాలర్షిప్‌కూ బహిరంగ సభలకూ, శుభము

వ్యాపార రంగం:- నిండు బంగారములు సొత్తులు, షేర్ యధాతథముగా నుండును. నూనెలు, నూనెగింజలు ధర తగ్గును వస్త్ర, జనపనార ధర హెచ్చును

ఆంధ్రభూమి

మంగళవారం, 11 ఏప్రిల్ 1972

పరీక్షలో బయల్పడిన సత్యాలు

రాష్ట్ర కాంగ్రెస్‌సంస్థలో నూతనవర్గం తెరుచుకుంది:- మహాభారత సంహిత "ప్రతివర్గ రసోదయ"మని విద్వాంసులంటారు:- కాంగ్రెస్ సంహిత "ప్రతి రభస రసోదయ"మని తెలియచెప్పడానికి విద్వాంసులక్కరలేదు:- ప్రేక్షకులందరకూ తెలుసును:- రాష్ట్ర విధానసభనుండి రాజ్యసభకు మొన్న జరిగిన ఎన్నికలలో పార్టీ వక్షాన పోటీకి నిల్పిన ఐదుగురు అభ్యర్థులలో నలుగురే గెలిచారు:- ఐదవఅభ్యర్థి ఓటమికి కారణం స్పష్టమేకదా?- నలుగురు విజేతలలోనూ ఒక్కరుమాత్రమే మొదటిలెక్కింపులో గెలిచారు:- మూడవ, ఐదవ, ఆరవ, లెక్కింపులలో తక్కినవారికి విజయం దక్కింది:- అనగా కాంగ్రెస్ సభ్యులలో కొందరు పార్టీఆదేశాన్ని ధిక్కరించి, తమ స్వీయాభిమతం ప్రకారం వోటు చేశారు:- పార్టీ ధిక్కరణ కొంచెం భారీగానే జరిగింది.

ఫలితాలు తెలిసినవెంటనే ప్రదేశ్‌కాంగ్రెస్ అధినేత శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌గారు 14 మంది ప్రముఖనాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేశారు:- వారందరూ పార్టీ ప్రయోజనాలకు వ్యతిరేకంగా కృషిచేశారని శ్రీ ఇస్మాయిల్ ఆరోపించారు:- "పార్టీలో ఇదివరకటి ముఠాల నాయకులు పార్టీ వ్యతిరేకతను బుద్ధిపూర్వకంగా ప్రోత్సహించారు:-" అన్నారు శ్రీ ఇస్మాయిల్:- వ్యవహారాన్ని సమగ్రంగా విచారణ చేస్తారట:- పార్టీధిక్కారాన్ని ప్రోత్సహించి, అధికారపక్షం అభ్యర్థిని ఓడించిన మురావారిపై దర్యాప్తు జరిగేవరకూ వారిని సస్పెండ్ చేశారు:- పార్టీ ఓటమికి, శ్రీ ఇస్మాయిల్‌గారు భిన్నులయారు:- "ఇలాంటి సంఘటన జరిగిన తరవాత, వ్యతిరేకవారిని కలుసుకుని సంభాషించడానికికూడా సిగ్గుపడుతున్నాను"— అన్నారు:- తన వ్యథను అంతఘాటుగా వ్యక్తీకరించారాయన.

సస్పెండ్ అయిన నాయకులందరూ ప్రముఖులు:- వారిలో ఐదుగురు బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గంలో మంత్రులుగా ఉండేవారు:- జిల్లాపరిషత్ చైర్మన్లు ఐదుగురు.- తక్కిన నలుగురు కూడా సీనియర్ కాంగ్రెస్ నాయకులు:- అగ్రనాయకులందరిని ఒకేసారి సస్పెండ్ చేయడం ఇదే మొదటిసారి.

ప్రదేశ్ కాంగ్రెస్‌లో ముఠా తగాయిదాలు యీనాటివికావు:- ముఠాలులేని, సమయం ఎన్నడూలేదు:- స్వాతంత్ర్యానికిపూర్వం పదవులూ, అధికారమూ, వాటి ప్రసక్తిలేకపోయినా, హేమాహేమీలు రెండుపక్షాలుగా చీలిపోయి నిరంతర కలహాలతో కాలక్షేపం చేసేవారు:- స్వతంత్రం వచ్చాక అధికారవ్యామోహం విజృంభించి కొత్తరకం ముఠాలు అవతరణకు దారి తీసింది:- ప్రతిచోటా పెత్తందార్లు ఆవిర్భవించారు:- ధనబలాన్నీ, కులదురభిమానాన్నీ ప్రయోగించి, ప్రాబల్యమూ, అధికారమూ సంపాదించారు:- క్రమంగా వేళ్లుపాతుకుని, అజేయులుగా వ్యవహరించారు:- మన రాష్ట్రంలోనేకాదు, దేశవ్యాప్తంగా మొత్తం కాంగ్రెస్‌పార్టీలోనే నుబేదార్లు వెలిశారు:- గీతలుగీసి "నుబా"లను పంచుకున్నారు:- అధికారం చేజిక్కించుకుని స్వప్రయోజనాలను నెరవేర్చుకుంటూ హాయిగా కాలక్షేపం చేయడం మినహా, వేరొకధ్యాసా ధ్యేయమూ లేకండా వ్యవహరించి, ప్రజాభిమానానికి దూరమైనారు:- కాంగ్రెస్ పార్టీ పతనాన్ని సంపూర్ణంగా సాధించారు.

మన రాష్ట్రంలోకూడా అదేతంతు నడిచింది.

ప్రధాని శ్రీమతి గాంధీగారు పార్టీకి రకరకాల శస్త్రచికిత్సలు చేసి, మొత్తంమీద మళ్లీ ప్రాణంపోశారు:- కాంగ్రెస్ మళ్లీ బలంపుంజుకుంది:- ప్రజలకు పార్టీ కొత్త పెత్తందార్లమీద నమ్మకం కుదరకపోయినా. ఇందిరాగాంధీగారున్నారు భయంలేదని భావిస్తున్నారు:- "నీటముంచినా, పాలముంచినా ఆమెదే భారం" అనుకున్నారు:- అందువల్లనే 1971 లోక్‌సభ ఎన్నికల్లోనూ, 1972 విధానసభ ఎన్నికలలోనూ, కాంగ్రెస్‌కు— అనగా శ్రీమతి ఇందిర పార్టీకి— ఘనతమ విజయాన్ని ప్రసాదించారు

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల ఎంపిక కొత్త ప్రమాణాలననుసరించి జరిగింది:- అంతవరకూ బలాఢ్యులైన పెత్తందారీ వర్గాలవారే పార్టీ యంత్రాంగాన్ని గుప్పెట్లో పెట్టుకుని రాజ్యమేలారు కనుక, సంఘంలోని దుర్బలులకూ, మైనారిటివర్గాలకూ వెనుకబడినవారికి న్యాయంజరగలేదని వివరించారు:- ఎంపికపద్ధతి మార్చాలన్నారు:- మోతుబారి కులాలవారి పెత్తనాన్ని అరికట్టి, యీసారి అర్భకవర్గాలవారందరికీ అవకాశమివ్వాలన్నారు:- ఆ సూత్రంమీదనే టికెట్లిచ్చారు

పెత్తందారీ వర్గాలవారందరూ నిరసించినా, ఆగ్రహించినా బలహీనవర్గాలవారందరూ కొత్త పద్ధతిని బ్రహ్మాండంగా హర్షించారు:- వారికి ఇతోధికంగా టికెటు లభించాయి:- నవశకం ప్రారంభమైనదని అందరూ సంతోషించారు:- పాతవారిలో టికెటు దొరకని కొందరు పార్టీని వ్యతిరేకించి, ఇండిపెండెంటుగా నిలబడినా మొత్తంమీద కాంగ్రెస్‌కు "న భూతో- న భవిష్యతి" అనదగినంత బ్రహ్మాండ విజయం లభించింది:- ఆర్థిక, సాంఘిక రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని సామాన్యులందరూ ఎదురు తెన్నులు చూస్తున్నారు.- శ్రీమతి గాంధీగారు నిర్దేశించిన అభ్యుదయ ధ్యేయాలపట్ల తమకు సంపూర్ణవిశ్వాసం ఉందనీ, శ్రీమతి గాంధీ ఏకైక నాయకత్వాన్ని మనసా వాచా, కర్మణా, బలపర్చి అనుసరిస్తామనీ, విజేతలందరూ తమ ఎన్నికల ప్రచారంలో జనావళికి ఖచ్చితమైన హామీలిచ్చారు:- ప్రమాణాలు చేశారు

ప్రజలు విశ్వసించారు:- వోట్లిచ్చి గెలిపించారు

కాంగ్రెస్ మెజారిటీ చూసేసరికి రాజకీయ పరిశీలకులందరికీ ఒక పద్ధతిగా భయం వేసింది.- ఇంత మెజారిటిలో క్రమశిక్షణా సంరక్షణ సాధ్యమవుతుందా?- బలహీనవర్గాలన్నింటికి ఉమ్మడిధ్యేయాలుంటాయా?- భావుకుల, మేధావుల, మనస్సులలో పరిపరి ఆలోచనలు తీగెలు సాగాయి

మొటమొదటి పరీక్షలోనే కథ అడ్డం తిరిగింది:-క్రమశిక్షణ ఉల్లంఘన భారీగా కానవచ్చినది:-అధికార పక్షాన్ని వ్యతిరేకించిన వారెవరో తెలియదు..ఏది తెలియాలో అది తెలిశాక వివరాలు దేనికి?- జనబాహుళ్యానికి వివరాలతో నిమిత్తం లేదు:-అధికారపక్షాన్ని వ్యతిరేకించే వర్గాన్ని లోలోపల నుండి సమర్థించే వారు అధికారపార్టీలోనే కొందరున్నారు:-అదీ నేటి సమస్య:-మురా పెనగులాట నడిపిస్తున్నది:- యీ వ్యవహారాన్నీ, ప్రేరణలనూ, యింకొక వ్యాఖ్యలో పరిశీలించాలి.

ఢిల్లీ మేయర్‌గా జనసంఘ్ అభ్యర్థి ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (యు ఎన్ ఐ)

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయరుగా జనసంఘ్ అభ్యర్థి శ్రీ కేదార్‌నాథ్‌సహానీ నేడు ఎన్నికైనారు

మేయర్ పదవికై పోటీలో శ్రీ కేదార్‌నాథ్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కిశోర్‌లాల్‌పై విజయం సాధించారు

శ్రీ కేదారనాథ్ సహానీకి 68 వోటు రాగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కిశోర్‌లాల్‌కు 48 వోట్లు లభించాయి

106 మంది కౌన్సిలర్లు గల ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్‌లో 57 మంది జనసంఘ్ సభ్యులున్నారు

మంత్రి ప్రభాకరరెడ్డికి నగర ఆర్. టి. ఎ. సిబ్బంది సన్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 10

నగరంలోని రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ కార్యాలయ సిబ్బంది సమస్యల నన్నిందినీ ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి పరిష్కరిస్తుందని రాష్ట్ర రవాణా మంత్రి కె ప్రభాకరరెడ్డి హామీ ఇచ్చారు

ఈనెల మూడవ వారంలో ట్రాన్స్‌పోర్టు అధికారుల సమావేశం జరుగనున్నదనీ ఈసమావేశంలో రవాణా నిర్వహణ వ్యవహారాలతోబాటు సిబ్బంది సమస్యలను గురించికూడా పరిశీలిస్తామనీ మంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి చెప్పారు

నూతనంగా రవాణాశాఖ మంత్రి పదవి చేపట్టిన శ్రీ ప్రభాకరరెడ్డిని సన్మానించటానికి రీజినల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ సిబ్బంది సభ ఏర్పాటు చేసిన సందర్భంగా ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ అలీ హుస్సేన్ మంత్రికి స్వాగతం చెప్పారు

ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీ గుడుదాస్ సభకు అధ్యక్షత వహించారు

తెలంగాణా ప్రాంతం ట్రాన్స్‌పోర్టు డిప్యూటీ కమిషనర్ శ్రీ జి వి కృష్ణారెడ్డి ఆర్ టి ఎ. మాజీ కార్యదర్శి శ్రీ రామగోపాలరాజు, ప్రస్తుత ఆర్ టి ఎ కార్యదర్శి శ్రీ జి ఎల్ కాలకృష్ణారెడ్డి ఈ సభకు హాజరైనారు

శ్రీ గౌరీశంకర్ వార్షిక నివేదిక చదివారు

శ్రీ జి వెంకటస్వామి సభకు వందన సమర్పణ చేశారు

ప్రభుత్వ ఉద్యోగాలకై హిందీలో ఇంటర్వ్యూలు

దేశవ్యాపంలో పరీక్షలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కోరినట్టు లోక్‌సభలో ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 (పిటిఐ)

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పోటీ పరీక్షలకై అన్ని భారతీయ భాషలలో ప్రశ్నాపత్రాలు తయారు చేయడానికి అవకాశాలను పరిశీలించడం తోపాటు, ప్రభుత్వ ఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్‌కై హిందీలో ఇంటర్వ్యూలు పెట్టే విషయమై ఆలోచించాలని కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కోరినది

ప్రభుత్వ ఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్‌కై హిందీలో ఇంటర్వ్యూలను నిర్వహించుతారని తర్వాత ఇతర భారతీయ భాషలలోను ఇంటర్వ్యూలను జరుపుతారని హోం వ్యవహారాల సహాయ మంత్రి రామనివాస్ మిర్దా నేడు లోక్‌సభలో తెలిపారు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వార్షిక నివేదికపై జరిగిన చర్చనుముగించుతూ శ్రీ రామ్‌నివాస్ మిర్దా ఈ సందర్భంగా కమిషన్ తగు అభివృద్ధిని సాధించలేదని దేశ ప్రజల అభిప్రాయాన్ని పార్లమెంటు అభిప్రాయాన్ని గ్రహించి పబ్లిక్ సర్వీస్ కమిషన్ మందుకు పోవాలని కోరారు

చర్చలో పాల్గొన్న సభ్యులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్మాణంలో వర్గాలను బట్టి ప్రాతినిధ్యం ఇస్తుందటాన్ని విమర్శించారు కమిషన్ నిర్మాణ విధానంలో శీఘ్రమైన మార్పులు అవసరమని వారు సూచించారు

ప్రభుత్వఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్‌లో ప్రభుత్వం అనుసరిస్తున్న భాషా విధానాన్ని కొందరు విమర్శించారు

బలహీనవర్గాలలోని ప్రతిభావంతులైన వారు రిక్రూట్‌మెంట్ పోటీ పరీక్షలలో పాల్గొనడానికి వీలులేకుండా వస్తున్న విధానం అవరోధాలు కల్పిస్తున్నదని వారు అన్నారు

నేటివరకోదన సాంకేతిక కారణాల వలన కొన్నిటికి ఉద్యోగుల రిక్రూట్‌మెంట్‌ను కమిషన్ పరిధిలో లేకుండా చేస్తున్నారని ఇందుపల ఆశ్రిత పక్షపాతం అవినీతి పెరుగుతున్నదని మంత్రులు వారి ఇష్టమొచ్చిన వారిని అక్రమంగా నియమించుతున్నారని కొందరు సభ్యులు ఆరోపించారు

కమిషన్ నిర్మాణాన్ని గురించి సభ్యులు చేసిన విమర్శలు సహేతుకంగా లేవని మంత్రి తమ సమాధానంలో తెలిపారు

న్యూస్‌ప్రింట్ దిగుమతి విధానం త్వరలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పిటిఐ)

కొత్త న్యూస్ ప్రింట్ దిగుమతి విధానాన్ని ప్రభుత్వం త్వరలో ప్రకటించగలదనినేడు రాజ్యసభలో విదేశ వాణిజ్య శాఖ ఉపమంత్రి ఎన్ సి జార్జ్ తెలియచేశారు

ఎం కె మెహతాలేవనిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రభుత్వం ఎక్కువగా న్యూస్‌ప్రింట్‌ను దిగుమతి చేయలేకపోవడానికి గంగారాం విదేశీమారక ద్రవ్యం కొరత అని, అదీకాక అమెరికా నుండి రుణసహాయం లభించడంలేదని ఆయన అన్నారు

1969-70లో 1867లక్షల విలువచేసే 165వేల టన్నుల న్యూస్ ప్రింట్ ను 1970-71లో 144వేల టన్నుల న్యూస్ ప్రింట్‌ను (విలువ1878లక్షలు)1971-72 సెప్టెంబర్ ఆఖరు వరకు 75వేల టన్నుల న్యూస్ ప్రింట్‌ను (విలువ 1003 లక్షలు) దిగుమతి చేసుకున్నామని అమెరికా హామీయాన్ని ఆపివేసినందున ఆ దేశం నుండి సాలీనా దిగుమతి చేసుకునే 25వేలటన్నుల న్యూస్‌ప్రింట్ ఇప్పుడు లభించబోదని బంగ్లాదేశ్‌తో చేసుకున్న ఒప్పందాన్ని అనుసరించి ఆదేశం నుండి 800లక్షల రూపాయల విలువచేసే న్యూస్‌ప్రింట్ లభించగలదని దీనిని వ్రాతకు ఉపయోగించవచ్చునని ఎన్ సి జార్జ్ తెలిపారు

ఎం కె కులకర్ణి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ తొంభైవత్సరం మనకు 4లక్షల 25వేల టన్నుల న్యూస్‌ప్రింట్ కావాలని మన దేశంలో జరిగే న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి 50వేల టన్నులని మంత్రి తెలిపారు

జె పి మాథుర్ తూపేగుండ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ కొన్ని పత్రికలు తమకు ఇచ్చిన న్యూస్‌ప్రింట్ కోటాను దుర్వినియోగంచేస్తున్నాయని ప్రభుత్వం ఎరుగుననివివరించారు దుర్వినియోగం జరుగకుండా నివారించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నదనిఆయనఅన్నారు న్యూస్‌ప్రింట్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధతను సాధించడానికై నాలుగు న్యూస్ ప్రింట్ ఉత్పత్తి పథకాలను ప్రభుత్వం చేపడుతున్నదని మంత్రి తెలిపారు

వైజ్ఞానిక పరిశోధనల ఫలితాలు ఘర్షణకు దగినట్టులేవని విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (యు ఎన్ ఐ)

వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనాసంస్థ (సి ఎస్ ఐ ఆర్) చేస్తున్న పరిశోధనల ఫలితాలు ఈసంస్థపెట్టుబడులకు తగ్గట్టుగాలేవని పార్లమెంటుపబ్లిక్ అకౌంట్స్ కమిటి ప్రకటించింది

సి ఎస్ ఐ ఆర్ చేస్తున్న పరిశోధనలపై లోగడ తయారైన నివార్యులపై ప్రభుత్వం ప్రకటించిన చర్యలను పబ్లిక్ అకౌంట్స్ కమిటి ఈ నివేదికలో సమీక్షించింది

కమిటి నివేదికను నేడు పార్లమెంటు ఉభయ సభలకు సమర్పించారు

పశ్చిమ దేశాలలో ఈ విధమైన పరిశోధనలకూ వాటి ఫలితాలకూ మధ్యఉండే సమన్వయం మనదేశంలో కనిపించడం లేదని కమిటి పేర్కొంటోంది

ఆర్థికమంత్రి చవాన్ అస్వస్థత

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 (పిటిఐ)

ఆర్థికమంత్రి శ్రీ వై బి చవాన్ నేడు అస్వస్థతకారణంగా ఎర్రకోటలోనూ ఆయన పాల్గొనవలసిన కార్యక్రమాలను రద్దు చేశారు

వికలాంగుల పునరావాస సమస్యపైగోష్ఠి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పిటిఐ)

"వికలాంగులకు వ్యక్తి విద్యలో శిక్షణ పునరావాసం" అనే విషయంపై జాతీయ స్థాయిలో ఐదు రోజులపాటు యిక్కడ జరిగే చర్చాగోష్ఠిని రాష్ట్రపతి శ్రీ వి వి గిరి రేపు ప్రారంభిస్తారు

వికలాంగుల పునరావాస సమస్యకు సంబంధించిన వివిధ అంశాలపై గోష్ఠిలో కూలంకషంగా చర్చ జరుపుతారు

వైద్యం ఇంజనీరింగ్ చర్చ సాంఘిక కార్యక్రమాలు, మానసిక తత్వశాస్త్ర రంగాలకు చెందిన 150 మందికి పైగా సభ్యులు యీ చర్చాగోష్ఠిలో పాల్గొంటారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు కూడా హాజరౌతారు

తెలంగాణ పోరాట రజతోత్సవం జరపాలని సి.పి.ఐ. నిర్ణయం

(ఆంధ్రభూమి వార్తాసేవ)

హైదరాబాద్, ఏప్రిల్ 10

తెలంగాణా సాయుధపోరాటం రజతోత్సవాన్ని జరపాలని మిలిటెంట్ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి నిర్ణయించింది

ఈ ఉత్సవాల నిర్వహణకు తెలంగాణా పోరాటానికి సంబంధించిన సమస్యలన్నిటినీ ముందుంచేందుకు శ్రీ రావి నారాయణరెడ్డి అధ్యక్షతన 41 మంది సభ్యులతో విస్తృత వేదికలో ఒక సమావేశం నెలకొల్పారు

త్రిపురాణాలు సి రాజ్యేశ్వరరావు ఒడ్డం ఎల్లారెడ్డి ఈ కమిటికి ఉపాధ్యక్షులుడాక్టర్ రాజ్ బహదూర్‌గౌడ్ దీని ప్రధాన కార్యదర్శి

ఉత్సవాల అధికారిక కమిటి నిర్ణయించింది

ఇటీవలి ఎన్నికలలో "అభివృద్ధి నిరోధక, మతోన్మాద శక్తులు" తుడిచిపెట్టుకుపోవడంపట్ల రాష్ట్ర మండలి గత వారం జరిపిన సమావేశంలో సంతృప్తి వెలిబుచ్చింది కాంగ్రెస్‌పార్టీ అనుకోకుండా అపూర్వ విజయం సాధించడానికి దోహదం చేసిన కారణాలను కూడా రాష్ట్రమండలి పరిశీలించింది

"కాంగ్రెస్ పార్టీ మరిన్ని సీటు సాధించడానికి సహాయపడిన మార్క్సిస్టుపార్టీ పాత్రను" రాష్ట్ర మండలి ప్రస్తుంచింది

"ప్రభుత్వం అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలకు" వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించడం గురించిమండలి చర్చించింది

చర్చాగోష్ఠి సూచనలు

(1వ పేజీ తరువాయి)

సూచించారు

జిల్లాఅధికారులు ప్రతి మూడు నెలల కొకసారి నివేదికను పోరుకు సమర్పించాలి బోర్డు ముందు తివరానికి సమర్పించాలనిగోష్ఠిలో అభిప్రాయపడ్డారు

భూసంస్కరణలు త్వరలో అమలు పరుచాలనీ, నాలుగవ ప్రణాళికను సమీక్షించాలనీ 1972-73 సంవత్సరంప్రణాళికను సిద్ధంచేసి అన్నిశాఖల వారికి కార్యక్రమాలను ఆదేశించాలని వారు కోరారు

నీటి పారుదల నదుపాయాలు కల్పించడానికి భూగర్భ జలాల అధిక వినియోగానికి పూనుకోవాలనీ, కొత్త ఐదవ పంచవర్ష ప్రణాళికను, సంవత్సర ప్రణాళికను, కొత్త దృక్పథంతో సిద్ధంచేయాలనీ గోష్ఠిలో అభిప్రాయపడ్డారు.

బలహీనవర్గాలలోనిదుర్భగనిర్మూలనకు ప్రత్యేక శ్రద్ధ చూపాలనికూడా వీరు సూచించారు

ఈ గోష్ఠికి అరు విభాగాలు పేర్కొనగా సూచనలు చేసాయి ఈసూచనల నన్నింటినీ మొదటి విభాగం చేసింది ఈ విభాగం సమావేశానికి శ్రీ గొలుచర్ల అధ్యక్షత వహించారు

ఉస్మానియా విశ్వవిద్యాలయ సాంఘిక శాస్త్రం ప్రధానాచార్యుడు డాక్టర్ జి లక్ష్మన్న అధ్యక్షతన రెండవ విభాగం సమావేశం జరిగింది వీరు హరిజన హాస్టళ్ళనిర్వహణ గురించి చర్చించారు

హరిజన హాస్టళ్లను పూర్తిగా సాంఘిక సంక్షేమశాఖవారు నిర్వహించాలనీ వసతి గృహంలో ఉన్న ప్రతి విద్యార్థికి ప్రస్తుతం ఇస్తున్న రొక్కం 25 రూపాయల నుండి 35 రూపాయల వరకు పెంచాలని వీరు సిఫార్సుచేసారు హాస్టళ్లకు గ్రాంటులు అధికం చెయాలని బాలికల హాస్టళ్ళ పేరుతో గ్రాంటులు తీసుకునేవారివి తీవ్రచర్యలు తీసుకోవాలని ఈ గోష్ఠిలో సూచించారు

సాంఘిక సంక్షేమశాఖ మాజీ డైరెక్టర్ శ్రీ ఎమ్ శ్రీరాములు అధ్యక్షతన జరిగిన మూడవ విభాగం సమావేశంలో ఆరోగ్య గృహవసతి విషయాల గురించి చర్చించారు

14 లక్షల హరిజన కుటుంబాలకు గృహవసతి కల్పించడం అవసరమనీ కుటుంబానికి ఐదు సెంట్ల భూమి చొప్పున 18 లక్షల కుటుంబాలకు నివేశన స్థలాలకోసం 50 కోట రూపాయల అర్థసాయం అయినా నిపుణ కలాల్లక్రింద కుటుంబానికి ఐదుసెంట్లు కేటాయించాలని పట్టణప్రాంతాలలో ఇప్పుడు ఇస్తున్నట్టు 150 చదరపు గజాలు గాక 200 చదరపు గజాల స్థలం గృహనిర్మాణానికి కేటాయించాలని వీరు సిఫార్సు చేసారు

గ్రామీణ గృహనిర్మాణ పథకంక్రింద వంద చదరపు గజాలకు బదులు 250 చదరపు గజాల స్థలం కేటాయించాలని గిరిజన కార్పొరేషన్ మాదిరిగానే, షెడ్యూలుకులాల కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని వీరు సూచించారు

గృహాలపై అదనపు రాబడిపన్నేవిధంగా గృహాల నిర్మాణం ఉండాలని అలాఉండే ఎడలో వారు రుణం చెల్లించగలరనికూడా ఈ గోష్ఠి అభిప్రాయపడింది.

విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్పు మొత్తం పెంచాలనీ, విద్యాలయాలలో 15 శాతం సీటు షెడ్యూలు తరగతుల విద్యార్థులకు నాలుగుశాతం సీటుషెడ్యూలుతెగలకు కేటాయించాలనీ వారికండి ఎటువంటి నిబంధనలు వసూలుచేయరాదని ఈ గోష్ఠిలో కోరారు

వికలాంగుల అనాథల సమస్యలను అరవ విభాగంవారు చర్చించారు

ఈ విభాగానికి మాజీమంత్రి శ్రీ ఎమ్ ఆర్ అప్పారావు అధ్యక్షత వహించారు

అశక్తులవంటి గృహాలను వారికోసం నిర్మించాలని ఉచిత రీతి చెల్లింపు పద్ధతిలో ప్రత్యేక గృహాలను వారికోసం నిర్మించాలని ఈ గోష్ఠిలో సూచించారు

కష్టజీవనపై నిషేధించడాన్ని తలంగాణాలోని అన్నిప్రదేశాలకు విస్తరించవలసినదనీ ఆంధ్ర ప్రాంతంలోని కొన్ని భాగాలలో కూడా దీనిని అమలు పరుచాలని వారు సూచించారు

అన్ని యూనివర్శిటీలలోను, పట్టణాలలోను బీదవారికి గృహాలను నిర్మించాలని వారు పేర్కొన్నారు

వయస్సు పరిశీలనవారి పెన్షన్లు కొనసాగించడం దుర్గు జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇవ్వాలని ప్రైవేటు రంగంలోని సంస్థలలో వికలాంగులకు ఉద్యోగాలను రిజర్వుచేయాలనీ వీరు సూచించారు

ఈ గోష్ఠి అనంతరం ఈ సూచనలను గురించి సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీఎమ్ విశ్వేశ్వరరావు, డైరెక్టర్ శ్రీ కె ఆర్ వేణుగోపాల్ విలేకరులు సమావేశంలో వివరించారు

ప్రభుత్వ గ్రాంటులను, విధులను దుర్వినియోగం చేసే అధికారులపై కఠినచర్యలు తీసుకోగలమని ఈ సందర్భంలో మాట్లాడుతూ మంత్రి శ్రీ కృష్ణారావు హెచ్చరించారు

ఎడిటర్ శ్రీ వేణుగోపాల్ వందన సమర్పణ చేసారు

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా మురహరి ఎన్నికయ్యే అవకాశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పిటిఐ)

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా రెండవ సారి ప్రతిపక్ష సభ్యుడు ఎన్నికయ్యే సూచనలు కానవస్తున్నవి శ్రీ ఖాన్‌గౌదారాజ్యసభ ఎన్నికలలో ఓడిపోయినదృష్టాఆయన స్థానంలో డిప్యూటి చైర్మన్ ఎన్నిక జరుగవలసిఉన్నది

రాజ్యసభలో సోషలిస్టువర్గం నాయకుడు శ్రీ మురహరి ఈ పదవికి ఎన్నిక కాగలరని తలుస్తున్నది

అయనకు కాంగ్రెస్‌పార్టీ సుండి ఇతర ప్రతిపక్షాల నుండి కూడా మద్దతు లభించనదని, శ్రీమతి ఇందిరాగాంధీలో గత వారం ఆయన చర్చలుజరిపిన అనంతరం ఈ అవకాశాలు ఏర్పడినవనీ తలుస్తున్నది.

ఘట్టోలో వలీఖాన్ సంప్రదింపులు

రావల్పిండి ఏప్రిల్ 10 (రాయిటర్)

పాకిస్తాన్ ఎగువ మైదాన రాష్ట్రాలలో చరిత్రాత్మక ప్రతిష్ఠాన్ని ఏర్పాటుచేసినట్ల పక్షపాతపు నేషనల్ అవామీపార్టీ నాయకుడు ఖాన్‌అబ్దుల్ వలీఖాన్ నేడు ప్రెసిడెంట్ భుట్టోను కలుసుకున్నారు

వలీఖాన్‌తోపాటు జమాయితే ఉలేమా ఇస్లామ్ నాయకుడు మౌలానా ముఫ్తి మహమూద్‌కూడా ప్రెసిడెంట్ భుట్టోను కలుసుకున్నారు చర్చలవివరాలుతెలియలేదు

ఉట్నూరులో మంచినీటివసరులకై లక్ష రూపాయల మంజూరు

(ఆంధ్రభూమి వార్త)

ఉట్నూరు, ఏప్రిల్ 10

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు పంచాయతీ సమితిలో మంచినీటి సరఫరాకు ప్రజలు ఎదుర్కొంటున్న కష్టనష్టాలు గుర్తించి వాటిని అధిగమించడానికి ఎంతో కృషిచేస్తున్నారని ఇటీవల ఉట్నూరు పంచాయతీ సమితి వివరించింది

ఉట్నూరు పరిధిలోని గిరిజన గిరిజనుల సమస్యలను పరిష్కరించడానికి ఇటీవల ఆదిలాబాద్ కలెక్టరు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ 1 లక్ష 10 వేల రూపాయల సహాయాన్ని మంజూరు చేశారు సమితి వినతిపత్రాధికారి ఇతర సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొనగా సమస్యల సమితిలో 169 గ్రామాలలోను 146 బోర్లలోనూ నూతులలోని పూడికలు తీయించటమూ, కొలతపుల ఆధ్వర్యంతోనూ ఈనెల 15వ తేదీలోగా పూర్తిచేయటానికై కృతనిశ్చయంతో కృషిచేస్తున్నారు

మంజూరు చేశారు సమితి వినతిపత్రాధికారి ఇతర సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొనగా సమస్యల సమితిలో 169 గ్రామాలలోను 146 బోర్లలోనూ నూతులలోని పూడికలు తీయించటమూ, కొలతపుల ఆధ్వర్యంతోనూ ఈనెల 15వ తేదీలోగా పూర్తిచేయటానికై కృతనిశ్చయంతో కృషిచేస్తున్నారు

పొరుగు రాష్ట్రాలనుండి ఎగుమతి తిరుపతికి నేరుగా బస్సు సర్వీసు

ప్రభుత్వం అనుమతించినట్టు

మంత్రి ప్రభాకరరెడ్డి ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 10 (పిటిఐ)

మద్రాసు బెంగుళూరుల నుండి వచ్చే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులు ఎగువ తిరుపతి వెళ్ళడానికి తమ ప్రభుత్వం అనుమతించినట్టు ఆంధ్ర ప్రదేశ్ రోడు రవాణా శాఖ మంత్రి శ్రీ కె ప్రభాకరరెడ్డి నేడిక్కడి పత్రికలకు చెప్పారు

మద్రాసు రవాణాశాఖ మంత్రి శ్రీ రామచంద్రన్‌తో చర్చల అనంతరం అయన ఈ విషయం వివరించారు

ప్రయోగం ఈ బస్సులు దిగువ తిరుపతి వరకు మాత్రమే వస్తున్నవి అయితే కొండపైకి రావడానికి చిన్న బస్సులను వినియోగించవలసిందిగా శ్రీ ప్రభాకరరెడ్డి సూచించారు

చిత్తూరుగుండా, బెంగుళూరు మద్రాసుల మధ్య బస్సుసర్వీసును తమ ప్రభుత్వం అనుమతించినట్టు శ్రీ ప్రభాకరరెడ్డి విలేకరులకు చెప్పారు

రష్యా, ఇరాక్ మధ్య స్నేహ ఒప్పందం

బాగ్దాద్ ఏప్రిల్ 10 (ఎ ఎఫ్ పి యు ఎన్ ఐ)

సోవియట్ యూనియన్ ఇరాక్‌లమధ్య నున్న స్నేహ సహకార ఒప్పందం శుక్రవారం బాగ్దాద్ రేడియో ప్రకటించినది

ఎదిహేను సంవత్సరాలవాటు అమలులో ఉండే ఈ ఒప్పందంపై సోవియట్ ప్రధాని అలెక్సిగిన్ ఇరాక్ అధ్యక్షుడు హసన్ అల్ బాకర్ సంతకాలు చేశారు

ఎళ్ళ మాసియాలోను ప్రపంచంలోను శాంతిసాధనను ఉభయదేశాలమధ్య రాజకీయ సాంస్కృతిక రంగాలలో సహకార పాదనేహ ఈ ఒప్పందం కుదుర్చుతున్నట్లు రేడియో తెలిపినది

శాంతియుత పరావరణానికి ముప్పు కలిగిన ఎవరైనా ఉల్లంఘించినా ఆ ప్రమాదాన్ని తొలగించి శాంతిరక్షణకు పరస్పరం సంప్రదింపులు జరుపుకోవాలని ఆ ఒప్పందంలో పేర్కొన్నారు

ఏ కూటమితోటి చేరందనీ ఉభయ దేశాలలో ఏవీ ప్రత్యేక వాణిజ్యమయే రీతిలో తమ భూభాగాన్ని ఉపయోగించుకో నివ్వరాదని కూడా ఆ ఒప్పందంలో పేర్కొన్నారు.

త్వరలో మాస్కోలో జరగనున్న సభలో ఆ ఒప్పందాన్ని దృఢీకరిస్తారు ఆ దృఢీకరణ అనంతరం ఒప్పందం అమలులోకి వస్తుంది

హెచ్చు బోనసుకై సింగరేణి కార్మికుల సమ్మె నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం ఏప్రిల్ 10

బాడిల్కర్ ఫార్ములా ప్రకారం 8 1/3 శాతం బోనసు ఇవ్వాలని కోరుతూ ఏప్రిల్ 25 నుండి సింగరేణి బొగ్గుగని కార్మికులు సమ్మె చేయుటకు నిశ్చయించారు. ఆంధ్ర ప్రదేశ్ కోయిలా కార్మికుల యూనియన్ అధ్యక్షులు శ్రీ కె యస్ దాస్ 20 కోరికలు గల ఒక సమ్మె నోటీసును గతవారం యిర్కుడి కాలరీ ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజరుకు శ్రీ వి యిల్ కిర్పాలదేకు అందచేసారు

ప్రోత్సాహక బోనసే పథకాన్ని అన్ని వరాల పనివారలకు వర్తింపచేయాలనీ, గనులలోపల పనిచేయునపుడు కల్పించాలని మేనేస్, మైనింగ్ సెక్షన్లలో కార్మికులకు వరిటి బదిలీ మంచినీటిని సరఫరా చేయాలనీ పలికాలంలో గని కార్మికులకు 'టి' యిచ్చే పద్ధతిని పునరుద్ధరించాలని కోల్ పేతలకు టన్నుకు 25 పైసల చొప్పున పెంచాలని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కార్మిక వాడలలో ప్రతి 200 మంది కుటుంబాలకు ఒక చౌక దుకాణం ఏర్పాటు చేయాలని సమ్మె నోటీసులో పేర్కొనారు

ఉద్యోగ విరమణ చేసిన కార్మికుల పిల్లలకు వారిలో ఉద్యోగావకాశాలు కల్పించాలనీ, ఆంధ్ర ప్రాంతీయులను చేర్చుకోరాదని బదిలీ కార్మికులకు కెటగిరి ఏర్పాటు కలిగించి వర్మనెంటు వర్కర్లుగా గుర్తించాలనీ కార్మికులు నిపసించే బస్తీలలో మంచినీటి నల్లలను ఏర్పాటు చేయాలని యూనియన్ తన నోటీసులో పేర్కొన్నది

ఈ న్యాయ సమ్మతమైన కోరికలను సింగరేణి యాజమాన్యం అంగీకరించక పోయిన పక్షంలో ఈ నెల 25నుండి కొత్తగూడెం యెల్లందు డివిజన్లలోని కార్మికులు నిరవధిక సమ్మె చేయుదురని యూనియన్ అధ్యక్షులు శ్రీ కె యస్ దాస్ పత్రికా విలేకరులకు చెప్పారు

హైదరాబాద్‌లో కార్మికమంత్రి శ్రీ టి అంజయ్యను, శ్రీ దాస్ శ్రీ కటీరు నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం కలుసుకుని కార్మికుల సమస్యలగూర్చి ఒక వినతిపత్రం సమర్పించింది ఈ ప్రతినిధివర్గం కొత్తగూడెం కాసన సభ్యులు శ్రీ తెకూరికాశయ్య (కాం)ను కూడా కలుసుకుని న్యాయమైన కార్మికుల సమస్యల గూర్చి పత్రముతో సంప్రదించవలసిందిగా కోరింది

రామగుండంలో అఖిల భారత బొగ్గు గని కార్మికుల మహాసభలు

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం ఏప్రిల్ 10

రామగుండం కాలరీస్‌కు చెందిన గోదావరిఖనిలో ఈ నెల 14 నుండి అఖిల భారత బొగ్గుగని కార్మికుల మహాసభలు జరుగుతాయని కె దగనులు ఉక్కుకాలా మంత్రి శ్రీ మోహన కుమారి మంగళం ఉమ పోగుచేసారని రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు శ్రీ ఎస్ నారాయణరెడ్డి ప్రకటించారు

దేశం నలుమూలల నుండి కార్మిక ప్రతినిధులు అనేకమంది హాజరవుతారని ఆంధ్రప్రదేశ్ సింగరేణి కాలరీస్ మజ్దూర్ సంఘానికు చెందిన 200 మంది ప్రతినిధులు కొత్తగూడెం యెల్లందుల నుండి ఈ మహాసభలకు హాజరవుతారు

జంగ్లాండుకు చెందిన "యునైటెడ్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్" అధ్యక్షులు కార్యదర్శి సభలు రంధ్రోజ్ పాల్గొంటారు జరిగే ఈ మహాసభలలో పాల్గొనబోతున్నట్లుగా మహానిధి అధ్యాస సంఘానికి తెలియ చేసారు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య, పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ మహాసభలో పాల్గొనగలరని నిర్వాహకులు ఏర్పాట్లు జరుపుతున్నారు

ఢిల్లీలో గంటకు నాలుగు ఇండ్ల నిర్మాణం

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 (యు ఎన్ ఐ)

ఢిల్లీలో తీవ్రంగాకల ఇండ్ల కొరత నివారణకై ఢిల్లీ అభివృద్ధిసంస్థ గంటకు నాలుగు ఇండ్లచొప్పున నిర్మిస్తున్నది

ఢిల్లీ అభివృద్ధిసంస్థ ఏడాదికి 16వేల మధ్యాదాయము గల కుటుంబాలకు అదాయం ఆనుసారంగా ఇండ్లను నిర్మించగలదని ఈ సంస్థ బోనాయి, మదాను కలకితాలలో నిర్మించుతున్న ఇండ్లన్నీ నాలుగురెట్లు అధికమని ఈ సంస్థ ప్రధాన ఇంజనీరు ఎస్ సి కపూర్ పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు

కొద్ది మాసాలలో 16 వేల ఇండ్ల నిర్మాణం పూర్తవుతాగలదని బాగీలో అధిక మంది నివాస సౌకర్యం అభివృద్ధిచగలదని కపూర్ తెలిపారు ఢిల్లీలో ఈవరకే 8వేల ఇండ్లను నిర్మించినది

ఢిల్లీనగరం పనితనరాలను తీర్చడానికి కనీసం 2లక్షల ఇండ్లకొరతనిధులకొరత భవనసంస్థ సామగ్రి కొరతకు సంబంధమైన నిపుణత కొరత పడడంవల్ల 2లక్షల ఇండ్ల నిర్మాణానికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చని భవన నిర్మాణ పరిశ్రమ తగ్గించడానికి ఢిల్లీ సంస్థ కృషి చేస్తున్నదని 1960లోనే పనివేల ఎకరాల స్థలాన్ని గృహాల నిర్మాణానికి సేకరించినదని కపూర్ తెలిపారు ఢిల్లీఅభివృద్ధిసంస్థయేగాక ఇటీవల ఇండ్లను పెట్టి ఇటుకలు తయారు చేస్తున్నది

పర్బిని విద్యార్థుల సమ్మె సంపర్భంగా 37 మంది అరెస్టు

బొంగాయిగాంవ్ ఏప్రిల్ 10 (పి టి ఐ)

పర్బినియా సమ్మెచేస్తున్న విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు నిన్న రెండు సారు లాఠీలు ప్రయోగించగా 37 మంది విద్యార్థులతో సహా 60 మంది గాయపడ్డారు

నిపేదార్థులు ఉల్లంఘించారనే ఆరోపణపై 37 మంది విద్యార్థులను అరెస్టు చేసారు

మరణాండ పాంతానికి ప్రత్యేకంగా ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయం నెలకొల్పాలని కోరుతూ ఫిబ్రవరి 28 వ తేదీ నుండి వ్యవసాయ కళాశాల విద్యార్థులు సమ్మె చేస్తున్నారు

సీజన్ టికెట్ చార్జీల హెచ్చింపునకు నిరసనగ బొంబాయిలో బంద్

బొంబాయి ఏప్రిల్ 10 (యు ఎన్ ఐ)

రైలు సీజన్‌టికెట్ చార్జీ పెంచడంపట్ల నిరసనగా జనసంఘ్ విజ్ఞప్తిని పురస్కరించుకొని నిన్న ఇక్కడ బంద్ జరిగినందు వల్ల ఉదయం లోకల్ రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగినది ఏ ద్యాహ్నానికల రాదాపు మామూలుగానే రైళ్ళరాకపోకలు సాగాయి

రైలుమార్గాలపై అడంగా కూర్చున్న ప్రదర్శకులలో 93 మంది మహిళలతోసహా సుమారు 616 మందిని పోలీసులు నిర్బంధించి తరువాత విడుదల చేసారు

మలాడ్ సేపన్‌వద్ద రైలుమార్గం నుండి ప్రదర్శకులను తొలగించడానికి పోలీసులు బాష్పవాయువు బెతాలూ ప్రయోగించారు కొంతమంది రాళ్ళుదువ్వారనీ, దానివల్ల ఆరుగురు పోలీస్ అధికారులు గాయపడారని అధికారులు చెప్పారు

మరోచోటకూడా పోలీసులు లాఠీలు ఉపయోగించారు

పంజాబ్‌లో కొత్త అకాలీ సంస్థ ఏర్పాటు

జలంధర్, ఏప్రిల్ 10 యు ఎన్ ఐ

"అవినీతి చర్యలకు తలవడిన సంత్ అకాలీ వాయకత్వాన్ని" గురుద్వారాలు, శిక్షణ రాజకీయాలనుండి తొలగించే లక్ష్యంతో "కరోమణిఅకాలీదళ్" (పాంతిక్ పేరిట ఒక కొత్త అకాలీ సంస్థ ఏర్పడినది

స్వర్గీయ తారాసింగ్ అనుయాయులు, గుర్నామ్‌సింగ్ ధిల్లాన్ వరాలకు చెందిన వారా నిన్న ఇక్కడ ఒక సదస్సు జరిపి ఆ సంస్థను ఏర్పాటు చేసారు

ఆనందస్థకు గుర్‌బచన్‌సింగ్ అధ్యక్షుడుగా ఎన్నికైనారు

గుండె రోగులకు పరమాయుశక్తి సాధనం

మధురై ఏప్రిల్ 10

అమెరికాలో ఒక సంస్థ వారు గుండె రోగులకు ప్రాణం నిలబెట్టగల పరమాయుశక్తి చోదక సాధనం ఒక దానిని రూపొందించారు బ్రెజిలో-హ్యూయార్క్ అన్న ఉత్తో పదిమంది రోగులకు ఈ సాధనాన్ని అమర్చి చూడాలనుకుంటున్నారు అందుకు ఈ అన్వేషి అధికారులు అమెరికా అటామిక్ కమిషన్ వారి అనుమతి కోసం ప్రయత్నిస్తున్నారు ఎందుకంటే రేడియో ధార్మిక సాధనాలు ఏవైనాసరే అణుశక్తి కార్యాలయాలు అనుమతి లేనిదే ఉపయోగించరాదని అమెరికాలో శాసనం ఉన్నది

పేస్‌మేకర్ 288 ఈ కృత్రిమ గుండె సాధనం పనిచేయటానికి కావలసిన స్వల్ప ప్రమాణపు విద్యుచ్ఛక్తిని జనింపచేయగలదు బ్యాటరీలతో పనిచేసే గుండె సాధనాలను ప్రతి సంవత్సరంన్నర, రెండు సంవత్సరాల కొకసారి తీసి మళ్ళీ పెటవలసి ఉంటుంది ఈ కొత్తదానిలో అట్టువంటి అవసరంలేదు ప్రాణాలు సిగరెట్లుపెట్టెలలో ఉండే ఈసాధనాన్ని శస్త్రచికిత్స ద్వారా శరీరంలో ఒకచోట అమర్చివేస్తారు నిమిషానికి 72 స్పందనాలతోక్కను సరంగా జనిస్తుండే విద్యుత్తు ఒక చిన్న తీగలోనుంచి గుండెకు చేరుతుంది.

మధ్యప్రదేశ్‌లో పట్టణ ఆస్తులపై త్వరలో పరిమితి

ఇందోర్, ఏప్రిల్ 10 (పి టి ఐ)

పట్టణ ఆస్తులపై పరిమితి విధించి భూకమతాలపై ఉన్న ప్రస్తుత పరిమితిని తగ్గించడానికి ఉద్దేశించిన బిల్లును విధాన సభ ప్రస్తుత సమావేశాలలోనే ప్రవేశపెట్టాలని మధ్యప్రదేశ్ ఎమిత్యం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ పి సి సేథీ సిన్న పత్రికలకు తెలిపారు

ఈ బిల్లు ఆమోదం పొందకపోవడానికి గాను అవసరమైతే విధానసభ సమావేశాలను పొడిగించగలమని బిల్లుల పరిశీలన సంఘ చైర్మన్ పి సి పటేల్ పత్రికలకు తెలిపారు ఈ బిల్లులో 14 పెద్ద గుడ్డగులు, 76 చిన్నగుడ్డగులు ఉన్నాయి

విద్యుచ్ఛక్తి సరఫరా లేక భీమవరం రైస్ మిల్లర్ల ఆందోళన

(ఆంధ్రభూమి విలేకరి)

భీమవరం ఏప్రిల్ 10

ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యాగారముగా పేరు పొందిన భీమవరం తాలూకాలో విద్యుచ్ఛక్తి సరఫరా లేక ధాన్యపు మిల్లుల పరిస్థితి తీవ్రతరంగా పరిణమించినది రాష్ట్రములోని అన్ని జిల్లాలు తాలూకాలలో కన్న భీమవరం తాలూకాలో ఎక్కువ బియ్యపు మిల్లులు ఉన్నాయి పెత్తకాలం ఆయిల్ ఇంజనులను తొలగించి కేవలం విద్యుచ్ఛక్తిపైనే నడిపిస్తున్న మిల్లుల పరిస్థితి ఆందోళనకరముగా ఉంది ముఖ్యముగా రైతు మిల్లులు పనిచేసే ఈ సీజనులో విద్యుచ్ఛక్తి లేక పోవడం మరి విచారకరముగా కనబడుతోంది ఒక మిల్లు యజమాని ధాన్యపు మిల్లులకు సీజనులోనే కరెంటు లేకపోవటం యితరనెలలో జీతాలన్నను కూలీలను పోషించటం కష్టంగా పుంటుందిన్నారు

రెండవపంట ధాన్యము మార్కెటులోకి వస్తున్న ఈ సమయములో, అధికధాన్యపు నిల్వల మిలంపట పేరుకుపోవడంతో ధాన్యము కొనేవారు తక్కువగా కనబడుతున్నారు అధిక పెట్టుబడులతో పండించిన ధాన్యానికి వెంటనే మార్కెటులేక పోవటంతో రైతుల పరిస్థితి మరీ అధ్వానంగా తయారైంది

బంగ్లాదేశ్ నుండి ఘోరీయెత్తున బిహారీ ముస్లిమ్‌ల పలస

దొంగచాటుగా సరిహద్దులుదాటి బిహార్‌లో ప్రవేశం

కిషన్‌గంజ్ (బిహార్), ఏప్రిల్ 10 (పి టి ఐ)

బంగ్లాదేశ్‌నుండి భారీ యెత్తున బిహారీ ముస్లిమ్‌లు పలస వస్తున్నట్లు పూర్ణియా జిల్లా కిషన్‌గంజ్ అరేరియా సబ్ డివిజన్ నుండి సమాచారం అందినది

బంగ్లాదేశ్‌లోని దినాజ్‌పూర్ జిల్లాలో కొనసాగుతున్న సరిహద్దుల గుండా ఇటీవలి కొన్ని వారాలలో బిహారీ ముస్లిమ్‌లు మన దేశంలో ప్రవేశించారని సరిహద్దులోని వర్గాలవారు చెప్పారు బిహార్ అధికారులు ఆ విషయాన్ని దృఢీకరించారు విదేశీయులకు సంబంధించిన చట్టంక్రింద తమ పేరును నమోదు చేసుకోకుండా చందువులతోపాటు ఉన్న ఆ బిహారీ ముస్లిమ్‌లెవరో కనుపెట్టడానికి పోలీసులు యత్నిస్తున్నట్లు కూడా అధికారులు తెలిపారు

భారతదేశంలోకి దొంగచాటుగా బిహారీ ముస్లిమ్‌లు ప్రవేశించారని బంగ్లాదేశ్‌లోని రాష్ట్ర అసెంబ్లీ సభ్యుడు ఫజుల్ కరీమ్ తెలిపారు

ఇటీవల వంద మంది బిహారీముస్లిమ్‌లను వారికి రక్షణగా పెంట వెళ్ళిన కొంత మంది సిఐఎ ఎత్తిరికి శికులను దినాజ్‌పూర్ సరిహద్దులో అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు

రాజధాని బంగ్లాదేశ్ బ్రోగ్రామ్‌పాల్ దినాజ్‌పూర్ జిల్లాల నుండి భారత దేశంలో ప్రవేశించడానికి బిహారీ ముస్లిమ్ శ్వాలు అధిక మొత్తంలో డబ్బు హెచ్చిస్తున్నట్లు బంగ్లాదేశ్ అధికారులకు సమాచారం అందినదని ఆయన తెలిపారు

జోర్డాన్‌తో వాణిజ్య సంబంధాల రద్దుకు ఈజిప్ నిర్ణయం

కైరో, ఏప్రిల్ 10 (ఎ పి)

ఈ నెలాఖరుకల్ జోర్డాన్‌తో ఈజిప్ వాణిజ్య సంబంధాలు నిలిపి వేయనున్నట్లు ఉల్లంఘిస్తామ్ పత్రిక తెలిపినది

ఉమ్మాన్‌లోని వాణిజ్య కేంద్రాన్ని మూసివేసారు

ఈ నెలతో కాలపరిమితి పూర్తి కానున్న వాణిజ్య ఒప్పందాన్ని పొడిగించారనీ ఆ పత్రిక తెలిపినది

జోర్డాన్‌తో అన్ని రకాల సంబంధాలను తగ్గించుటకు దేనుకోవాలనే సాదత్ నిర్ణయాన్ని అమలు పరచేందుకు ఆర్థిక, విదేశ వాణిజ్య మంత్రిత్వశాఖలు లిఖితలో చర్యలు చేపట్టుకొంటున్నాయి

ఈ నెల 20 వ తేదీకల్లా ఎర్రదేశంవెళ్ళి పోవలసినదని కైరోలోని జోర్డాన్ రాయబార కార్యాలయ సిబ్బంది ఈ జిప్ ప్రభుత్వ ఆదేశంనకు

మిడిదొడ్డి జిల్లా పరిషత్తు హైస్కూలు వార్షికోత్సవము

నిడదవోలు ఏప్రిల్ 10

నిడదవోలు తాలుకా మిడిదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవము ఇటీవల జరిగినది

రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఎం. ఎ రవీంద్రాన్ ముఖ్య అతిథి ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం రామారెడి అధ్యక్షత వహించారు డి చంద్రయ్య నివేదిక చదివారు

వివిధ పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్యాతిథి బహుమతి ప్రదానము చేసారు

శ్రీ టి. బాలమల్లయ్య వందన సమర్పణతో సభ ముగిసినది,

త్వరలో పంజాబ్‌లో 20వ అఖిలభారత సర్వోదయ సమ్మేళనం

హైదరాబాద్, ఏప్రిల్ 10

20వ అఖిలభారత సర్వోదయ సమ్మేళనం పంజాబ్‌లో జలంధర్ సమీపానగల నకోదరా పట్టణంవద్ద జరుగుతుంది

రాష్ట్రంనుండి పెనమ్మేళనానికి హాజరు కాదలచుకున్నవారు ఈనెల 30వ తేదీలోగా ప్రతినిధ్య రుసుం 5 రూపాయలు తెలిపి ప్రతినిధ్య పత్రములను రైల్వే కన్సెషన్ పొందుటకు దిగువ పేర్కొన్న కార్యాలయములందు పొందవచ్చునని రాష్ట్ర సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీ సి వి దారి పత్రికా ప్రకటనలో తెలియజేసారు

ప్రతినిధ్య రుసుం పంపవలసిన చిరునామాలు:-

1. కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర సర్వోదయ మండలి, గాంధీభవన్, హైదరాబాద్, 2 శ్రీ బింగాల సూర్యనారాయణ కార్యదర్శి కృష్ణాజిల్లా సర్వోదయ మండలి, గాంధీ హాల్, విజయవాడ 3 శ్రీ హీరాలాల్ జైన్ మెయిన్‌బజార్ విశాఖపట్నం-2 4 శ్రీ ఎమ్ సూర్యారావు, సర్వోదయ అధ్యనెజర్ శ్రీరామకృష్ణ వికృతి ఆశ్రమం భీమవరం.

గోవధ నిషేధానికై రాజ్యాంగ సవరణపై కమిటీ పరిశీలన

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పి టి ఐ)

గోవధ నిషేధానికు సవరణపై పరిశీలనకు ప్రతిపక్షం 1967 జూన్‌లో సమర్పించిన సంపూర్ణ గోవధను పూర్తిగానిషేధించే సవరణం రాజ్యాంగం సవరణ గురించి ప్రస్తుతం పరిశీలన జరుపుతున్నది అయితే గెలెట్ మెదిలైన ఇబ్బంది పాదపశువులను వధించరాదని చట్టపరిత్వ నిషేధం విధించే ప్రతిపాదనలేదు

నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ మంత్రి జగజీవన్ రామ్ ఒక పత్రిక సమాధానంగా ప్రకటనలను తెలియచేశారు

150 సంవత్సరాలనుండి:



సంప్రదించండి
డాక్టర్ మాలిస్ ఆర్ ఎమ్ పి.

ఒక్క ఎలర్జీ, అస్థిపటిమిలకు ఒకటిగానులతలకు నిమ్మకింగానుపత్రికగానూ నయంచేయగల నిపుణులు, ప్రపంచప్రసిద్ధ 150 సంవత్సరాల నుండి పేరు సంపాదించిన ఎర్మాణని పేరుపడినది

సంప్రదించు వేళలు:
ఉ 9-00 నుండి 1-00 గంటలు
సా 5-00 నుండి 8-00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ
మొదట అంతస్తు పింకి టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ వారాయిణగూడా హైదరాబాద్-29
ఫోన్. 56401

(B A P)



ఎక్కడ
లైఫ్‌బాయ్
వున్నదో అక్కడ
ఆరోగ్యం వున్నది

లైఫ్ బాయ్ సబ్బుతో స్నానం చేసి పోయి గారిపేది ఇంకేదీ లేదు. మిమ్మల్ని తాజాగా ఉల్లాసంగాను, ఆరోగ్యవంతంగాను వుంచేది ఇంకేదీ లేదు. అన్ని విధాలా లైఫ్ బాయ్ వంటి సబ్బు ఇంకేదీ లేదు.

లైఫ్‌బాయ్
మురికిలో గల సూక్ష్మ క్రిములను కడిగివేస్తుంది

లింటాస్ - L.62-140 TL

హిందుస్థాన్ లీవర్ వారి వస్తువు

రెమ్‌కో మీ కోసం
ప్రవేశపెట్టుతున్నారు
జనరంజనీ
శక్తివంతమైన,
దృఢమగు, 3-బ్యాండ్ల
వాల్వ్ రేడియో.

రూ. 245/-
మాత్రమే
(పన్నులు అదనము)
ఆకర్షణీయమైన రూపము, ఇంతకంటే ఎక్కువ వెలగల అనేక రేడియోలతో పోల్చదగిన శబ్దము మరియు పనితనము.
4 వాల్వ్‌లు, ఆధునిక సర్క్యూట్ కలది.

రెమ్‌కో
REMCO
రేడియో & ఎలెక్ట్రికల్స్
మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్,
మైసూర్ రోడ్, బెంగుళూరు-26
బ్రాంచ్ ఆఫీసులు:
డి-4, యూనిట్ బిల్డింగ్స్, జయమహాల్ పదిలర్ రోడ్, బెంగుళూరు-2 మోహన్ మేన్షన్, 383, మౌంట్ రోడ్, మద్రాసు-2.
19డి మరియు ఇ, కార్నెల్-బిల్డింగ్, నెహ్రూ రోడ్, ఎర్రమంజిల్, హైదరాబాద్-18. నెం. 5-9-201/2, ఏరాగ్ అలి వంతు, హైదరాబాద్.

మైసూరు, గోవా, తమిళనాడు, కాలికట్ మరియు పాండిచెరికి డిస్ట్రిబ్యూటర్లు:
హెగెడె & కంపెనీ, గుప్త మార్కెట్, కెంపెగౌడ రోడ్, బెంగుళూరు-9. 11, అగర్‌వాల్ మేన్షన్, 35, మౌంట్ రోడ్, మద్రాసు-2.

SISTA'S-RR 542 TEL

తక్కువ రుణాల పంపిణీ

కలెక్టరు శ్రీ పార్థసారథి బూర్గంపాడు సమితిలోని గిరిజన రైతులు 186 మందికి ఒక్కొక్కరికి వంద రూపాయల చొప్పున పశుగానం కొనుగోలునకుగాను తక్కువ రుణాలను అందచేసారు

18 గ్రామాలలో నివసిస్తున్న 144 మంది గిరిజనులకు కలెక్టరు పట్టాలు పంచిపెట్టారు అనేక చోట్ల గ్రామస్థులు భూమి పట్టాల నిప్పించవలసిందిగా కలెక్టరుకు వినతిపత్రాలు సమర్పించారు.

యెల్లందు పంచాయతీ సమితిలోని తామేవల్లి గ్రామంలో రైతులకు కలెక్టరు తక్కువ రుణాలు పంచిపెట్టారు. అప్పాయిగూడెం రైతులకు ఏడు ఎద్దుల జతలను, 40 మంది గిరిజనులకు లాంతరను కూడా శ్రీ పార్థసారథి పంచిపెట్టారు. తహశీలారు శ్రీ యస్ ఆనార్దనరావు, బి డి ఓ. శ్రీ మహ్మద్ అక్రం కలెక్టరు వెంట యున్నారు

నడిమళ్ళ గిరిజన పంచాయతీ సమితి మండలి గిరిజన రైతులకు సొంత స్వావలంబన సాయిక రుణాలుగా 16 వేల రూపాయలు ఇచ్చారు

నాలుగవ తరగతి సిబ్బంది భవనం

కలెక్టరు ఇమ్మంలో నాలుగవ తరగతి ఉద్యోగుల అసోసియేషను భవనానికి శంకుస్థాపనోత్సవం చేసారు ఈ భవనం 35 వేల రూపాయల వ్యయంతో నిర్మించబడింది జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ ఖాజామొహిదుద్దీన్ స్వాగతం పలికారు. ఆయన శ్రీ పార్థసారథికి ఒక వినతిపత్రం కూడా సమర్పించారు. నాలవ తరగతి ఉద్యోగుల సౌకర్యార్థం భవనం యిండడం తెలంగాణాలో యిదే ప్రథమం ఈ భవనానికి ఒక లక్ష రూపాయలు సెటు కేటాయిస్తున్నట్లుగా కలెక్టరుచెప్పారు. శ్రీ వి భద్రయ్య వందన సమర్పణ చేశారు

కొత్త పద్ధతిలో పంజాబ్ రైతుల నిరసన

లుధియానా ఏప్రిల్ 10 (యు ఎన్ ఐ)

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కిసాన్ వ్యతిరేక విధానాలవల్ల కొత్త పద్ధతిలో నిరసన తెలియచేయాలని పంజాబ్ రైతులు నిర్ణయించారు బ్యాంకులు ఇతర సహకార సంస్థలకు తాము చెల్లించవలసిన బాకీలను నగదు రూపంలోకాక వస్తురూపంలో చెల్లించాలని వారు నిర్ణయించారు ఈ మేరకు త్వరలో బ్యాంకులకు నోటీసు ఇవ్వగల మని 1967-68 సంవత్సరపు సేకరణ ధర వంతున తమవద ఉన్న నిల్వలన్నిటినీ జూన్ 1వ తేదీలోగా తీసుకువెళ్ళి బాకీల క్రింద జమ కట్టుకోవాలని వారు బ్యాంకులను కోరగలరని సంఘం అధ్యక్షులు మెహిందర్‌సింగ్ చెప్పారు

విమానాన్ని మళ్ళించిన నేరంపై అమెరికా సైనికుని అరెస్టు

వాషింగ్టన్, ఏప్రిల్ 10 (యు ఎన్ ఐ)

వియత్నామ్ యుద్ధంలో పాల్గొని వచ్చిన రిచర్డ్ ప్లాయిడ్ మెకాయ్‌ని ఎఫ్ బి ఐ పోలీసులు నిన్న అరెస్టు చేసారు గత శుక్రవారం నాడు విమానాన్ని దారిమళ్ళించి 5 లక్షల డాలర్ల విలువ చేసే విమానాన్ని విడుదల చేసినట్లు అయినపై నేరం అరోపించారు.

తత్కాల్ రుణాల పంపిణీ

కలెక్టరు శ్రీ పార్థసారథి బూర్గంపాడు సమితిలోని గిరిజన రైతులు 186 మందికి ఒక్కొక్కరికి వంద రూపాయల చొప్పున పశుగానం కొనుగోలునకుగాను తక్కువ రుణాలను అందచేసారు

18 గ్రామాలలో నివసిస్తున్న 144 మంది గిరిజనులకు కలెక్టరు పట్టాలు పంచిపెట్టారు అనేక చోట్ల గ్రామస్థులు భూమి పట్టాల నిప్పించవలసిందిగా కలెక్టరుకు వినతిపత్రాలు సమర్పించారు.

యెల్లందు పంచాయతీ సమితిలోని తామేవల్లి గ్రామంలో రైతులకు కలెక్టరు తక్కువ రుణాలు పంచిపెట్టారు. అప్పాయిగూడెం రైతులకు ఏడు ఎద్దుల జతలను, 40 మంది గిరిజనులకు లాంతరను కూడా శ్రీ పార్థసారథి పంచిపెట్టారు. తహశీలారు శ్రీ యస్ ఆనార్దనరావు, బి డి ఓ. శ్రీ మహ్మద్ అక్రం కలెక్టరు వెంట యున్నారు

బంగ్లాదేశ్ రాజ్యాంగ పరిషత్తు సమావేశాలు ప్రారంభం

స్పీకర్‌గా అబ్దుల్ హమీద్ ఎన్నిక

ఢాకా, ఏప్రిల్ 10 (ఇ ఎన్ ఎ)

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నట్టు గత సంవత్సరం మార్చి 26వ తేదీన షేక్ ముజీబుర్ రహమాన్ చేసిన ప్రకటనను ఆ స్వాతంత్ర్య ప్రకటనను ముజీబ్‌నగర్‌లో గత సంవత్సరం ఏప్రిల్ 10వ తేదీన ధృవీకరించడాన్ని బంగ్లాదేశ్ రాజ్యాంగ పరిషత్తు నేడు ఏకగ్రీవంగా ఆమోదించినది

బంగ్లాదేశ్ రాజ్యాంగ పరిషత్తు ఈనెల 4వ తేదీన సభలో ప్రధానిచేసిన ప్రకటన ప్రతిని వ్రతిలో పచ్చిన వారసు పరిశీలి. చానని దానిలో ప్రధాని వనంగంలో లేని భాగం ఉన్నదనీ ప్రధాని వన గం మొదటనే అవత్రికత అ దజేసారా తలను కోదలిదానని శ్రీ వాజ్ పేయి అన్నారు

సభలో చేసే ప్రసంగాన్ని మొదట వ్రతి కలకు విడుదల చేయడం ఎప్పుడూ జరుగ దనీ అంటూ శ్రీ వాజ్ పేయి ఆరోపణను విదేశాంగ శాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ త్రోసివుచ్చారు ఈ ఆరోపణ నిరాధార మైందని ఆయన అన్నారు

ప్రసంగ సమయంలో సభ్యులు కలిగించే అంతరాయం వల్ల సభలో రికార్డు కేసేవారు కొన్ని కొన్ని సందర్భాలలో కొన్ని విష యాలు వదిలివేయవచ్చునని అయితే విలే కరులు వాటిని బరిగా వినగలిగి సేకరించ వచ్చునని సి పి ఐ సభ్యుడు శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ అన్నారు ఒకవారి అలా జరిగిం దని కూడా స్పీకర్ శ్రీ థిల్లాన్ అన్నారు

సి ఐ బి శాఖ అధికారుల అత్యధికోత్సా హంవల్ల ఈసేదా ఏర్పడి ఉండవచ్చునని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ జ్యోతిర్మయిబాసు వ్యాఖ్యానించారు.

ఈ విషయంలో దర్యాప్తు జరుపుతామనీ ఒకవేళ అది నిజమైన పక్షంలో సభాహక్కుల కమిటీకి నివేదించగలనని శ్రీ థిలాన్ అన్నారు

నాగార్జున సాగర్ నీటి మట్టం

హైదరాబాద్, ఏప్రిల్ 10

నాగార్జున సాగర్ జలాశయంలో ఈ రోజుతదయం నీటిమట్టం 497.60 ఎం ఎం.

ప్రధాని ప్రసంగంలో లేని భాగం పత్రికలో ప్రకటించినట్టు ఆరోపణ

పరిశీలనకు స్పీకర్ థిల్లాన్ హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 యు ఎన్ ఐ.

ఈనెల 4వ తేదీన లోక్‌సభలో చేసిన ప్రసంగంలో లేని అంశాలను ఒక ఆంగ్ల దిన పత్రిక ప్రకటించిందని జనసంఘ్ సభ్యుడు శ్రీ వాజ్‌పేయి వాదనను పురస్కరించుకొని ఆకాశవాణి సభా కార్యక్రమాల పాలనాధికారులను పరిశీలించడానికి స్పీకర్ శ్రీ థిల్లాన్ అంగీకరించారు

వాస్తవాన్ని గురించి తెలుసుకునేందుకు ఆ పత్రికకు వ్రాయగలనని కూడా శ్రీ థిల్లాన్ హామీ ఇచ్చారు

ఈనెల 4వ తేదీన సభలో ప్రధానిచేసిన ప్రకటన ప్రతిని వ్రతికలో వచ్చిన వారసు పరిశీలి. చానని దానిలో ప్రధాని వనంగంలో లేని భాగం ఉన్నదనీ ప్రధాని వన గం మొదటనే అవత్రికత అ దజేసారా తలను కోదలిదానని శ్రీ వాజ్ పేయి అన్నారు

సభలో చేసే ప్రసంగాన్ని మొదట వ్రతి కలకు విడుదల చేయడం ఎప్పుడూ జరుగ దనీ అంటూ శ్రీ వాజ్ పేయి ఆరోపణను విదేశాంగ శాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ త్రోసివుచ్చారు ఈ ఆరోపణ నిరాధార మైందని ఆయన అన్నారు

ప్రసంగ సమయంలో సభ్యులు కలిగించే అంతరాయం వల్ల సభలో రికార్డు కేసేవారు కొన్ని కొన్ని సందర్భాలలో కొన్ని విష యాలు వదిలివేయవచ్చునని అయితే విలే కరులు వాటిని బరిగా వినగలిగి సేకరించ వచ్చునని సి పి ఐ సభ్యుడు శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ అన్నారు ఒకవారి అలా జరిగిం దని కూడా స్పీకర్ శ్రీ థిలాన్ అన్నారు.

సి ఐ బి శాఖ అధికారుల అత్యధికోత్సా హంవల్ల ఈసేదా ఏర్పడి ఉండవచ్చునని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ జ్యోతిర్మయిబాసు వ్యాఖ్యానించారు.

ఈ విషయంలో దర్యాప్తు జరుపుతామనీ ఒకవేళ అది నిజమైన పక్షంలో సభాహక్కుల కమిటీకి నివేదించగలనని శ్రీ థిలాన్ అన్నారు

బెంగాల్ ఎన్నికలపై వినోబా, జయప్రకాశ్ వంటివారిద్వారా విచారణ: నంబూద్రిపాడ్ విజ్ఞప్తి

కోజికోడ్, ఏప్రిల్ 11 (పి టి ఐ)

పశ్చిమబెంగాల్‌లో ఇటీవల ఎన్నికలు జరిగినతీరుపై కమ్యూనిస్టు నియోజకవర్గాలకు సంబంధించి అయినా వారమెంటరీ కమిటీతో లేదా ఆదర్శవంతులైన ప్రజాకర్షణ గల రాజకీయ పార్టీలతో సంబంధం లేని వారికుంటికానీ విచారణ జరిపించి చూడవలసినదని ప్రధానిని మార్క్సిస్టు పార్టీ నాయకుడు నంబూద్రిపాడ్ నేడు కోరారు.

మూడులోజులపాటు జరిగిన సోషలిస్టు యూత్ పెడరేషన్ సభలు ముగిసిన సందర్భంలో నిన్న ఇక్కడి ఒక పెద్ద బహిరంగసభలో పసంగిస్తు ఆయన పైవిధంగా సభలు చెప్పారు

పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెస్‌కు విజయం దక్కార్చి పెట్టనది "ఇందిర ప్రభావం" కాదనీ "తుపాకులు, పోలీసుల ప్రభావం" అని ఆయన అన్నారు

ఆ ఎన్నికల గురించి కోర్టుకు వెళ్ళవలసి న దని చెప్పేవారు సమాధానమిస్తూ "దానిపై తీర్పు వస్తుందనేది ప్రజా న్యాయస్థానాలే తప్ప ఆ కోర్టులు కాదని ఆయన అన్నారు

కేరళలో మార్క్సిస్టుపార్టీ మునిసిపాలిటీల మధ్య ఐక్య సంఘటన ప్రసక్తి ఉండదనీ. 1967వ సంవత్సరం ఎన్నికలలో తమతో కలసి ఆ తరువాత కాంగ్రెస్‌లో చేరి ఐక్యసంఘటన మంత్రి వర్గాన్ని కూలదోసినదని అటువంటివి మరచిపోతాలనీ ఆయన అన్నారు.

ఇక తామపక్ష పార్టీలతోటి ఐక్యసంఘటన నిర్మాణానికి తమ పార్టీ కార్యక్రమాన్ని రూపొందించవున్నదని ఆయన చెప్పారు

విస్తృత ప్రాతిపదికపై జాతీయస్థాయిలో ఐక్యసంఘటన నిర్మాణానికి తమ పార్టీ కార్యక్రమాన్ని రూపొందించవున్నదని ఆయన చెప్పారు

ఐక్యసంఘటన నుండి మునిసిపాలిటీగను వంపేసి, బెంగాల్, తరహాలోనే కేరళలో కూడా ఎన్నికలు జరిపించవచ్చని శ్రీ నంబూద్రిపాడ్ అన్నారు

శిశు, వంటాయతీ సిస్సు, పట్టణాలలోని భూములపై పన్ను మొదలైన సమస్యలపై కేంద్రకిపాసీసలనిగవధిక పోరాటం సాగిస్తుం దని శ్రీ ఎ. కె గోపాలన్ ప్రకటించారు.

మార్క్సిస్టులతో పొత్తుకు లిమాయే అనుకూలత

పూనా, ఏప్రిల్ 10 (పి టి ఐ)

దేశ లో రాజకీయ మహాధ్యమాన్ని తీసుకువచ్చే లక్ష్యంతో మార్క్సిస్టు పార్టీతో పొత్తుకలవడానికి సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే నేడు అనుకూలత ప్రకటించారు

రాజకీయ పరిస్థితుల పాలక్యం కారణంగా ఈవిధమైన పొత్తు ఆదరణీయమే నని ఆయన అభిప్రాయం ప్రకటించారు.

ఏప్రిల్ 15, 16 తేదీలలో పార్టీ విధాన నిర్ణయసంఘం ఢిల్లీలో సమావేశమైనప్పుడు, ప్రజానీకానికి నచ్చేవిధంగా పార్టీ స్వరూప స్వభావాలను మార్చవలసిన అవశ్యకత వివరిస్తానని ఆయన చెప్పారు

145వేల రూపాయలు ఖరీదుచేసే పెట్రోలు ప్రమాదవశాత్తు దగ్ధం

కలకత్తా, ఏప్రిల్ 10 (యు.ఎన్ ఐ)

ఇక్కడొక ప్రైవేట్ వ్యాపారస్తునికి చెందిన ఆయిల్ టాంకర్‌కు అగ్ని ప్రమాదం సంభవించి, 1.45 000 రూపాయలు ఖరీదుచేసే పెట్రోలు దగ్ధమైనది అగ్ని మానక దళాలవారు ఒకగంటలో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

ఉస్మాన్‌గంజ్‌వద్ద రిసాలాఅబ్దుల్లాలో
16-4-72 ఆదివారం ఉదయం
10-00 గంటలకు
ఆఖరు వేలం
కొందంతస్తుల బంగా నెం: 5-2-888 నుండి 891 వరకు అన్ని సౌకర్యాలు, 8 షెడ్లు, నివాస గృహాలు కలిగివున్నది. బంగా మొత్తం వెలకు రు: 1200/- కిరాయి వచ్చును. కొన్ని భాగాలు స్వాధీన పరుచబడును భవనం లాల్‌గా గాని లేదా భాగాలలోగాని వేలం వేయబడును
విజేత [సత్య] కిరణ్
న్యూ స్టార్ డైజ్ లాడ్జి లోపల
మొఘల్‌పురా మార్కెట్, హైదరాబాద్.
ఫోన్: 51891
(Khan & Sons)

నాగిరెడ్డి, డి. వి. ప్రభృతులకు శిక్ష

(12 వ పేజీ తరువాయి)

ప్రచారం చేయడానికి సభలు సమావేశాలు ఏర్పాటుచేయాలని, భూస్వాముల కబ్జాలో ఉన్న బంజరు భూములను, ఒకప్పుడు గిరిజనుల కబ్జాలో ఉన్నా తర్వాత భూస్వాములు అక్రమపద్ధతులద్వారా ఆక్రమించుకొన్న భూములను వంటివి చేయాలని. ఐక్య పోరాటానికి ప్రజలను ఆయత్తంచేసే పోరాటం విజయానికి విస్తృత ప్రాతిపదికను నిర్మించదలదాన్న విషయం స్పష్టమైనదని న్యాయమూర్తి తన తీర్పులో వ్రాసారు

సాయుధ పోరాటం ప్రారంభించడానికి వర్షాకాలం ఉపయుక్తంగా ఉండగలదని అట్లు వగడ సదస్సు పాంతీయ కమిటీ నిర్ణయించగా కొందరు అతివాదులు కార్యక్రమం మొదటి దశను సరకుగొనకుండా త్వరపడి పోరాటం ప్రారంభించినట్టు ప్రాంతీయ కమిటీవారి పొహసవర్యమ నిరసించినట్టు తెలుసున్నదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు

భారత ఎదుర్కొనవికి వ్యతిరేకంగా విదోహవ్యూహమైన పోరాటం రాష్ట్రవ్యాప్తి వ్యతిరేకంగా బలప్రయోగం పాగించడం భారత రాజ్యాన్నుమతి 121-ఎ కింద కుట్రమైన నేరమని, విప్లవకమ్యూనిస్టులు ఆ నేరానికి పాల్పడ్డారని ప్రాసిక్యూషన్ రికార్డు ద్వారా రుజువుపరచినదని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

నిందితులలో మొదటివ్యక్తి శ్రీ నాగిరెడ్డి తుపవన్నిన కారణంగా ఒకరని ప్రాసిక్యూషన్ స్పష్టంగా తేల్చినదని కూడా తీర్పులో పేర్కొన్నారు

శ్రీ నాగిరెడ్డిఆంధ్రపాంతవిప్లవకమ్యూనిస్టు గూపునాయకుడు శ్రీ టి నాగిరెడ్డి రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి సాయుధ ప్రజాపోరాటాలు నిర్మించే తంలోనే 1969 "ఎప్రిల్ 11న ఆంధ్ర ప్రదేశ్ విధాననభ్యత్వానికిరాజీనామాచేసారు

నిందితులలో రెండవవారు శ్రీ దేవులపల్లి వేంకటేశ్వరరావు ప్రాంతీయకమిటీ కార్యదర్శి నిందితులలో నాలుగవ వ్యక్తి శ్రీ ఎ వి. వజ్రవేలుశెట్టి విధానసభ మాజీ సభ్యులు.

సెషన్స్‌కోర్టులో గత సంవత్సరం ఏప్రిల్ 4వ ప్రారంభమైన ఈ కేసులో ప్రాసిక్యూషన్ మొత్తం 826 మంది సాక్షులను పరీక్షించినది

న్యాయమూర్తి తీర్పు వినడానికి వచ్చిన ప్రేక్షకజనంతో కోర్టుహాలు క్రిక్కిరిసిపోయింది తీర్పు పూర్తిపాఠం చదువడానికి రెండు గంటలు పట్టింది.

విప్లవకారులు ముఖాలమీద చిరునవ్వు కాండవినుండగా తీర్పు విన్నారు. శ్రీ నాగిరెడ్డి మాత్రం ఒకటిరెండుసార్లు సిగరెట్లు కాల్చుకోవడానికి కోర్టుహాలునుండి బయటకు వచ్చారు.

నిందితులలో చాలా మంది1969 డిసెంబరునుండి కోర్టు నిర్బంధంలో ఉన్నారు 14 మంది మాత్రం బెయిలుమీద బయట ఉన్నారు

నేరస్థులెవట్టు రుజువుకాని వారిని- మరికేసులలో లేనట్లయితే వెంటనే విడుదల చేయాలని న్యాయమూర్తి ఉత్తరువిచ్చారు

ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె జయరాం దారెడ్డికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బీమేశ్వరరావుకు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ చంద్రశేఖరరావును నిందితుల తరపు సీనియర్ న్యాయవాది శ్రీ ఎస్ వి ఎల్. నరసింహం ఆయనకు సహాయకులుగా ఉన్న శ్రీ ఆర్ వి సుబ్బారావు, శ్రీ వి. వెంకటేశ్వర్లు, శ్రీ ఎం తిరుపతయ్యకు న్యాయమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రమంత్రిమండలి జయబనుండి కూడా సాక్షులనరప్పించడం. సాక్ష్యాలు సేకరించడం మొదలైన పనులు అత్యంత ప్రతిభావంతంగా నిర్వహించినందుకు స్పెషల్ డ్యూటీ అధికారి శ్రీ రామచంద్రారెడ్డిని ఆయన సహాయాధికారులను కూడా న్యాయమూర్తి అభినందించారు. ఈకేసు దర్యాప్తు కూడాలా వరకు న్యాయంగా జరిగిందని ఆయన అన్నారు

ఈ కేసులో శిక్ష పొందినవారు: శ్రీయుతులు టి నాగిరెడ్డి, డి వెంకటేశ్వరరావు డి కృష్ణమూర్తి, ఎ. వి. వజ్రవేలుశెట్టి, సి హెచ్. శ్రీనివాసరావు ఎం. నారాయణస్వామి వి రామలింగారెడ్డి. ఎం. సోమారెడ్డి, ఎ వెంకటేశ్వరరావు. కె. మోహన్ రెడ్డి ఎస్ వి కృష్ణయ్య. కె కోటయ్య. ఎస్ సుబ్బారెడ్డి కె పాండురంగారావు, పాలి సుందరయ్య కె. రామకోటి, సుందర లక్ష్మీనరసయ్య బి నరసింలు. బి. సుబ్బారావు, సి హెచ్ అప్పన్న, జి. నారాయణరావు టి వెంకటేశ్వర్లు. సంతరాజు

విడుదలైనవారు: శ్రీయుతులు ఎస్. రామారావు వి గోపాల్‌రెడ్డి, సి హెచ్ శంకరరావు. ఎ నారాయణరెడ్డి ఎం.సుబ్బారెడ్డి, ఎసి వెంకటరెడ్డి, వై జానకిపతి, కె రామకృష్ణారెడ్డి, ఎ వి నరసింహారెడ్డి, కె లక్ష్మారెడ్డి, ఆర్. వీరవెంకయ్య. కె ఎస్ ఆర్. కార్, గోవిందప్పనాయుడు, కె రామకృష్ణ, బి సంజీవి. కె అంజమ్మ చౌదరి, [illegible] శ్రీమతి కె. వీణాకుమారి.

శ్రీమతి వీణాకుమారి శ్రీ అంజమ్మ చౌదరి సతీమణి కార్యాలయ పరిధిరిని విడుదల చేశారు శ్రీ చౌదరి పోరాటంలో ప్రవేశించినప్పుడు మెడికల్ కాలేజి విద్యార్థిగా ఉన్నారు శ్రీ చౌదరి డాక్టరిని, శ్రీమతి వీణాకుమారి ఎంబిబిఎస్ విద్యార్థిని అవియు ఎస్ ఐ. తెలుపుతున్నది

క్రీడాభూమి

రంజీ ట్రాఫీ సెమీ ఫైనల్స్:

హైదరాబాద్ పై బెంగాల్ ఆధిక్యత

కలకత్తా, ఏప్రిల్, 10 (పి టి ఐ.) (యు ఎన్ ఐ)

రంజీ ట్రాఫీ సెమీఫైనల్స్ పోటీలో హైదరాబాద్‌పై బెంగాల్ మొదటి ఇన్నింగ్స్‌లో 107 పరుగుల ఆధిక్యత సంపాదించింది.

విన్న రెండవ రోజు సాయంత్రం ఆట ఆపు చేసేసమయానికి 5 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసిన బెంగాల్ ఇట్టు వేడు 290 పరుగులకు ఆలౌట్ అయింది.

అంబర్‌రాయ్ 185 పరుగులు చేసి అవుట్ కాలేదు.

ఆ తరువాత హైదరాబాద్ ఆట తన రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి ఆట ఆపు చేసేసమయానికి మూడు వికెట్ల నష్టానికి 54 పరుగులు చేసింది అప్పటికి జయంతిలాల్ 29 పరుగులతోను. పటౌడి 15 పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు.

హైదరాబాద్ ఆటలో గోవిందరాజ్ 4 వికెట్లు, జైసింహ 3 వికెట్లు పొందినారు

రేపు ఆట వివరిలోజు,

స్కోరు వివరాలు:

హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్: 188

బెంగాల్ మొదటి ఇన్నింగ్స్: చౌధురి సి జేగ. వి. గోవిందరాజ్ 8, గోపాల్ బోస్ సి. పటేల్, వి. గోవిందరాజ్ 22,జిజిభాయ్ ఎల్ వి. డబ్ల్యు గోవిందరాజ్ 4. అంబర్ రాయ్ నాటౌట్ 185 అశోక్ గంగోత్ర, సి జయంతిలాల్. వి అవిద్ అలి 84, గోస్వామి, సి కృష్ణమూర్తి. వి గోవిందరాజ్ 28, వీమయ్యరాయ్, సి అవిద్ అలి వి జైసింహ 2, గుహ, సి. అబ్దుల్‌హయ్, వి జైసింహ 1, సర్కార్ రనవుట్ 11, దోష సి. అండ్ వి జైసింహ 23. భట్టవర్తి, ఎల్ వి డబ్ల్యు ముమ్‌తాజ్ 1, ఎక్స్‌ట్రాలు 21 మొత్తం 290

వికెట్ల పతనం: 1-28, 2-38, 3-38, 4-94, 5-177, 6-182 7-190, 8-204, 9-251

బౌలింగ్: గోవిందరాజ్ 32-1-55-4 అవిద్‌అలి 38-10-79-1, అబ్దుల్‌హయ్ 8-1-4-0 నాథిర్ మెహతా 22-2-55-0, జైసింహ 28-10-47-3 ముమ్‌తాజ్ 4-5-1-19-1

హైదరాబాద్ రెండవ ఇన్నింగ్స్: జేగ ఎల్ వి డబ్ల్యు భట్టవర్తి జయంతిలాల్ బ్యాటింగ్ 29, సులాన్‌సలీం వి గుహ అబ్దుల్‌హయ్ సి. జిజిభాయ్ వి భట్టవర్తి 8, పటౌడి బ్యాటింగ్ 54 ఎక్స్‌ట్రాలు 1, మొత్తం 3 వికెట్లకు 44 పరుగులు,

వికెట్ల పతనం 1-1, 2-12, 3-27

బౌలింగ్: గుహ 12-3-37-1, భట్టవర్తి 14-1-10-10-2. దోషి 2-0-6-0

రైలుమార్గాల విద్యుదీకరణ

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

హౌరా- ఢిల్లీ మార్గంలో లాగమైన హౌరా- తుండా విభాగంలో రైలు మార్గం విద్యుదీకరణ ఇప్పటికే పూర్తిఅయింది. తుండా- ఢిల్లీ విభాగంలో రైలుమార్గం విద్యుదీకరణ 1975-76 నాటికి పూర్తి కాగలదని ఆశిస్తున్నారు.

ఇంతేకాక వాలుగవ ప్రణాళికాకాలంలో ఈ క్రింది విభాగాలలో విద్యుదీకరణ ప్రారంభించారు ఇందుకు సంబంధించిన పనులు అ మలు జరుగుతున్నాయి వీరార్- సబర్మతి, పాన్స్‌కుంటా- పాల్డియా. బాల్తేరు- కిరాన్‌దుల్, మదాసు- విజయవాడ విభాగాలు వేరు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్రమంత్రి శ్రీ మహమ్మద్ అమీన్ ఖురేషీ ఈ విషయాలు వెల్లడిచేశారు.

ఖమ్మం జిల్లా గ్రామంపై బందిపోట్ల దాడి

2 వేలు విలువ చేసే ఆభరణాల అపహరణ

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 10

కర్రలు ధరించిన ఆరుగురు బందిపోటు దొంగలు ముగా ఖమ్మం జిల్లా,నందిత పురం గ్రామంలోని ఒక గృహంపై గతఆదివారం తాడు దాడి జరిపి ఆ ఇంటి నుండి 2245 రూపాయలు విలువ చేసే బంగారు, వెండి, ఆభరణాలు ఎత్తుకు పోయారు.

ఆ ఇంట యజమానిని తాడు కొట్టి ఆ నగలను ఎత్తుకు పోయారు.తమను అడ్డగించకుండా నిరోధించిన గ్రామస్థులను కాల్చితే కొట్టగా కొంత మంది గాయ పడ్డారు.

గోవా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం పునర్ వ్యవస్థీకరణకు చర్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పి టి ఐ)

పార్లమెంట్ సభ్యుడు శ్రీ పురుషోత్తమ కాకోడ్కర్ నాయకత్వంలోని గోవా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాన్ని రద్దు చేసారు.

ఢిల్లీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ వాది శ్రీ శివ చరణ్ గుప్తాను. గోవా పార్టీ పునర్‌వ్యవస్థీకరణనిమిత్తం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నియమించారు. శ్రీ గుప్తాకు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధికారాలన్నీ ఉంటాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

చిట్ టెండర్ నోటీసు (రి-కాల్)

టెండర్ నోటీసు నెం: ఆర్.డబ్ల్యు.ఎస్./ఆర్.సి.డబ్ల్యు/72-3

దిగువ తెల్పిన పనులకు ప్రతి పనికి ఎదురుగా పేర్కొన్న తేదీలో సాయంత్రం 4-00 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీర్ రూరల్ వాటర్‌సప్లయి (రీజనల్ కమిటీ వర్క్స్) సర్కిల్, ఇంటి నెం: 3-6-107. హిమాయత్‌నగర్ హైదరాబాద్-29 ఆంధ్రప్రదేశ్‌వారికి అందునట్లుగా వర్కిల్ హెల్ ఇంజనీరింగ్‌శాఖలో రిజిస్టరయిన కంట్రాక్టర్ల నుండి ప్రముఖ కంపెనీలనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు (ఐ ఎస్ టి, తెరువబడును టెండరుదార ఆమోదిత ప్రతినిధులు హాజరుకావచ్చును.

వరుస నెంబర్	పని పేరు	కంట్రాక్టు వద్దతి	ధరావతు	సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం	పూర్తి చేయవలసిన గడువు	సేల్స్‌టాక్స్‌తో సహా టెండర్ డాక్యుమెంట్ సెల్ ధరలు	టెండర్ డాక్యుమెంటు అందించే తేది	టెండర్ డాక్యుమెంటు దరఖాస్తులు తీసుకొనే ఆఖరు తేది	టెండరు తీసుకొనే ఆఖరు తేది
1	2	3	4	5	6	7	8	9	10
(1)	కొడంగల్: డబ్ల్యు ఎస్ ఎస్. మహబూబ్ నగర్ జిల్లాలో 67,000 గాలను లేదా 3 04,500 లీటర్ల ఆర్. సి సి ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్ నిర్మించుట	ఇ1	రు: 2,250/-	ఇఇ ఆర్‌డబ్ల్యుఎస్ (ఆర్ సి డబ్ల్యు) డివిజన్ హైదరాబాద్	ఆరు నెలలు	25-75	6-4-72	17-4-72	20-4-72
(2)	కొడంగల్ డబ్ల్యు ఎస్.ఎస్:- (ఎ) 100 ఎమ్ఎమ్ 160 ఎమ్ఎమ్. 200 ఎమ్ ఎమ్‌ల 1068 మీటర్ల బోర్‌వాలమధ్యన ఎ సి. కనెక్టింగ్ మెయిన్ వేయుట జాయింటింగ్ (బి) 5791 మీటర్ల పొడవు ఏ. సి. తరగతి II పంపింగ్ 200ఎమ్ఎమ్ డయా వేయుట జాయింటింగ్ (సి)ఆర్.సి.సి నమ్ అండ్ పంపుహౌస్ 56880 లీటర్లు లేదా 12,500 గ్యాలను నిర్మించుట (డి)పంపిణీ వద్దతికి 80 ఎమ్ఎమ్,100 ఎమ్ ఎమ్,160 ఎమ్.ఎమ్,200ఎమ్.ఎమ్,ఎ సి పైపులాన్ II వేయుట జాయింటింగ్ (ఇ) హెడ్ వర్క్స్ అండ్ ఎస్. ఆర్. సెటిలో స్టాప్ క్వార్టర్ల నిర్మించుట (ఎఫ్) హెడ్ వర్క్స్ సర్వీస్ రిజర్వాయర్‌కు బేర్‌వెర్ పెన్సింగ్ ఏర్పాటు	ఇ1	3,750/-	.....	.....	30-90	.....	.....	.....

గమనిక: టెండర్ డాక్యుమెంట్ల ఖరీదు ప్రతుత్య డైరీ లేదా సేల్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో పి డబ్ల్యు డి 8 "యి. రిమిటెన్సులు III ఇతర రిమిటెన్సులు, పి.డబ్ల్యు.డి. ఆఫీసర్లచే వర్తుబాటు చేయబడువట్టి ఎకౌంటు క్రింద సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర కేవ శాఖలో నూపించిన ప్రకారం దిల్లింపి, టెండర్ దరఖాస్తులు జతపరచి, సూపరింటెండింగ్ ఇంజనీర్, రూరల్ వాటర్ సప్లయి (ఆర్ సి డబ్ల్యు) సర్కిల్ హైదరాబాద్ ఇ-నెం: 3-6-107, హిమాయత్‌నగర్: హైదరాబాద్-29 అ వ్రతు పంపవలెను

టెండర్ షెడ్యూల్ ఖరీదుకు మనియార్డర్లు, బ్యాంకు డ్రాఫ్టులు అంగీకరించరు

ప్లాను స్పెసిఫికేషన్లతో టెండర్ డాక్యుమెంట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్.డబ్ల్యు.ఎస్ (ఆర్.సి డబ్ల్యు) సర్కిల్ హైదరాబాద్‌నుండి పైన పేర్కొన్న తేదీలో పొందవచ్చును.

(కృష్ణారావునారం)
సూపరింటెండింగ్ ఇంజనీర్
రూరల్ వాటర్ సప్లయి (ఆర్ సి డబ్ల్యు) సర్కిల్
హైదరాబాద్-29

ఉట్నూరు సమితిలో నేటినుండి గ్రామ సభలు ప్రారంభం

(ఆంధ్రభూమి విలేకరి)

ఉట్నూరు, ఏప్రిల్ 10

ఉట్నూరు బ్లాక్‌లోని 40 గ్రామ పంచాయితీలలో నూ నేటినుండి 20వ తేదివరకు గ్రామసభలు నిర్వహించడానికై బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ మహమ్మద్ మనూర్‌అలీ నాయకత్వంలో కార్యక్రమాలు ఏర్పాటయినాయి పంచాయతీ విస్తరణాధికారి శ్రీ డి రాజేశ్వరరావు కూడా ఈ విషయంతో విడి.ఓటు తోడ్పడ్డారు

ఈ సభలో 1971-72 సంవత్సరం జాబితా ఆదాయవ్యయాల లెక్కలనుసభ్యులకువివరించటమేకాక 1972-73 జాబితా పద్దతులను చూడా ఈ సభలలో నిర్ణయించేట్టు కార్యక్రమాలు ఏర్పాటైనాయి

ఈ సభల నిర్వహణకు వర్యవేక్షించడానికై 4 లేక 5 గ్రామ పంచాయితీలకు ఫీల్డ్‌వర్కరీలు, గ్రామసేవకులు నియమిస్తారు

రేషన్ కార్డులకోసం సికిందరాబాద్ ప్రజల ఆందోళన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఏప్రిల్ 10

రేషన్‌కార్డుల పంపిణీలో జరుగుతున్న అవకతవకలు నిరసిస్తూ సికిందరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికిందరాబాద్ విభాగంలో పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దారు కార్యాలయాన్ని నేడు ఉదయం చుట్టుముట్టారు సికిందరాబాద్‌లోని సుదూర ప్రాంతాల నుండి మండుటెండలో వచ్చిన ఆ సందర్శకులు డిప్యూటీ తహసీల్దారు శ్రీ రాజారెడ్డిని కలుసుకొని తమ గోడు వినిపించుకున్నారు. కార్డుల పంపిణీలో కాంహరణం జరుగుతోందని వారు కోరారు.

ఇదిలా ఉండగా సికిందరాబాద్ పౌరసంఘపు కార్యదర్శి శ్రీ టి. శివలింగం, కార్యదర్శి శ్రీ జేవియర్, సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ యాదగిరి నాయకత్వాన వివిధ ప్రాంతాల నుండి గుంపులు గుంపులుగా జనసమ్మర్దం రేషన్‌కార్డులు పొందడంలో వేలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వారు డిప్యూటీ తహసీల్దారుకు వివరించారు కోపోద్రిక్తులైన జనాన్ని ఆ నాయకులు శాంతపరచారు. ఆ తర్వాత రద్దీ తగ్గించడానికి డిప్యూటీ తహసీల్దారుకు తోడుగా మరో పదిమంది క్లర్కులు పనిచేస్తారని ప్రజలకు హామీ ఇచ్చారు.

అధికారులు అప్పటికి దరఖాస్తులను కూడా సరఫరా చేయలేక పోయినందున ముప్పిపల్ కార్యాలయంముందే ఒక్కొక్క కార్డును 25-50పైసలకు బహిరంగంగా విక్రయించారు ఎన్నికలలో తాము చేసిన వాగ్దానాలను నిలబెట్టు కోవాలని కొత్తగా ఎన్నికైన విధానసభ సభ్యులను కొంత మంది ప్రజలు కోరారు

కార్డుల పంపిణీకై సికిందరాబాద్ పౌరసంఘపు వారు డిప్యూటీ తహసీల్దారుకు ఉచితంగా ఆరువేల దరఖాస్తుపత్రాలను సరఫరా చేసారు.

అమెరికన్ విమాన దాడుల విరమణకు స్వరణ్ సింగ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 10
(పి టి ఐ యు ఎన్.ఐ)

వియత్నామ్‌పై బాంబులవర్షం కురిపించడానికి అమెరికా స్వస్తి చెప్పాలనీ, వియత్నామ్ నుండి "విదేశాలన్నీ" తమ సేనలను ఉపసంహరించుకోవాలనీ విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ నేడు మరోసారి విజ్ఞప్తి చేసారు

శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ ప్రభృతులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి నేడు లోక్‌సభలో సమాధానమిస్తూ ఆయన పై విధంగా విజ్ఞప్తి చేసారు

వియత్నామ్‌పై అణుస్త్రాన్ని ప్రయోగించే ఉద్దేశ్యం లేదని అమెరికా అధికార ప్రతినిధి చేసిన ప్రకటన "అంచోళనను కొంత ఉపశమింపచేసేది"గా ఉన్నదని ఆయన అన్నారు.

అణ్వస్త్రం ప్రయోగించాలనే ఉద్దేశ్యం "ఇంకా ఏమూలన్నా ఉంటే" దానికి కూడా వెంటనే అమెరికా ప్రభుత్వం స్వస్తి చెప్పగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు

అణ్వస్త్రం ప్రయోగించేపరిస్థితి ఏర్పడితే దానికి వ్యతిరేకంగా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా సమీకరించగలమని అంతకు ముందు ఆయన అన్నారు.

వియత్నామ్‌పై అమెరికా విమానదాడులు తీవ్రం చేయడానికీ, చైనాలో నిక్సన్ జరిపిన చర్చలకూ ఏమైనా సంబంధం ఉన్నదేమో చెప్పకూడదని ఆయన తెలిపారు

నిక్సన్ చైనా పర్యటన తరువాత ఘటనలను జాగ్రతగా గమనిస్తున్నామనీ, "మన శ్రేయస్సుల రక్షణకు తగు చర్యలు గైకొనగలమ"ని ఆయన చెప్పారు

అమెరికా చర్యను ఖండిస్తూ అంతకు ముందు పలువురు సభ్యులు ప్రసంగించారు

వియత్నామ్‌లో శాంతిసాధనకు 1971వ సంవత్సరంలో నిక్సన్ సూచించిన అష్టసూత్ర పథకం అంతకుముందు ప్రతిపాదన కంటెమెరుగనీ అయితే దక్షిణవియత్నామ్ విప్లవ ప్రభుత్వం చేసిన "నిర్మాణాత్మక మైన" రెండు వివరణలపట్ల అమెరికా క్రియాశీల వైఖరి ప్రకటించకపోవడం విచారకరమని ఆయన అన్నారు

ప్రభుత్వ స్థాయిలో కానీ ప్రభుత్వేతర స్థాయిలో కానీ వియత్నామీ సమస్యపై ఆసియా దేశాల మహాసభను ఏర్పాటు చేసే ఉద్దేశ్యం ప్రస్తుతానికి లేదని మంత్రి చెప్పారు

బారితక కారణాలతోనవో ఎన్నో కారణాలవల్ల ఆ సమస్యను త్రిదేశామంతర పరిశీలించలేదని ఆయన చెప్పారు

నగరంలో సినిమాలు

అజంతా	...దాసాన్
క్యామ్,	...దాసాన్
సుధ	...దాసాన్
సంగం	...దాసాన్
రామకృష్ణ 8రీ ఎం.ఎం.	...దాసాన్
దిలాదీ	...జిగ్రిదోస్త్
అశోక్	...ఎక్ హసీనా దో దివానే
మనోహర్	...ఎక్ హసీనా దో దివానే
నవరంగ్	...బాంబే టు గోవా
లత	...దోరాహా
సంగీత	...దోరాహా
కల్పన	...రాము వసాద్
అపూ	...రాము వసాద్
స్కైలన్	...రాము వసాద్
ప్యాలస్	...అలమ్ అరా
లిబర్టీ	...బెన్‌హర్
రీగల్	...రాజ్‌మహల్
సాగర్	...రాజ్‌మహల్
మినర్వా	...రాజ్‌మహల్
అప్సర	...రాజ్‌మహల్
విజయ	...బీదలపాట్లు
బసంత్	...బీదలపాటు
సుదర్శన్	...కలికాలం కానికి
అంబిలి	...కలికాలం కానికి
అలంకార్	...మట్టిలో మాణిక్యం
ప్రభాత్	...అమ్మమాట
వెంకటేశ్	...సంపూర్ణ రామాయణం
ప్యారడైజ్	...సంపూర్ణరామాయణం
రామకృష్ణ 70 ఎం.ఎం	...మాష్
నటరాజ్	...మెకో కాలహాన్
టివోలి	బెంప ఎట్ ఆక్స్‌ఫోర్డ్
	...అందీ బ్యాక్ హెడ్స్
లిడో హౌస్	...మాగన్‌స్టబ్
పాలా	...7 థ్రిల్స్ 7
విజ్ఞాన్	...దుష్మన్
అమర్	...ప్రేమనగర్
దీపక్	...పిలావిడుగా
కృష్ణ	...ఓకొడుకు
రహత్	...రైతుకుటుంబం
కాలాజ్	...బార్డర్ తీరలు
శాంతి	...మా యింటి కోడలు
రాజేశ్వర్	...మా యింటి కోడలు
కమల్	...మా యింటి కోడలు

విశాఖపట్టణంలో సినిమాలు

అలంకారి	...కలికాలం కానికి
చిత్రాలయ	...కథానాయకుడు
కృష్ణ	...చరణదాసి
నవరంగ్	...రైతు కుటుంబం
పరమేశ్వరి	...బలేపాప
వూర్	...రాజమహల్
ప్రభాత్	...బుల్లెమ్మ బుల్లోడు
రామకృష్ణ	...బందిపోటు భయంకర
సరస్వతి	...బీదలపాట్లు
లక్ష్మి	...గంగా తేరా పానీ అమృత్
జగదాంబ	...మలిశ్వరి
మనోరమ	...నాదాన్
లీలామహల్	...దిల్లీ అప్ మిస్ సెన్ బోయ్
రాజేశ్వరి	...సంపూర్ణ రామాయణం



ఎంటూరు జనరల్ ఆసుపత్రిలో శిశువుల విభాగం వారికు రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖాండూభాయి దేశాయి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం. రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ టి రాఘవేంద్రరావు జిల్లా కలెక్టర్ శ్రీ కె జయలక్ష్మి తదితరులు ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ ఎల్. సూర్యనారాయణ, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె కోటయ్య రామయ్య కూడా చిత్రంలో ఉన్నారు.

లలితకళల పరీక్షా ఫలితాలు

HYDERABAD, April 10

The following are the Roll Nos. of the candidates who are provisionally declared successful at the Government Certificate/Diploma Examinations in Fine Arts and Applied Arts conducted by the State Board or Technical Education and Training, Andhra Pradesh, Hyderabad in January, February and March 1972:

CERTIFICATE EXAM. FOR PREPARTORY COURSES IN PAINTING, SCULPTURE, APPLIED ARTS & COMMERCIAL ART.

First Class Roll No. 12 only
Second Class: Roll Nos. 2 3 4 5 6 9 11 and 13
Third Class: Roll Nos. 7 8 and 17
Failed in one subject only:
History of Arts and Civilization: Roll Nos, 1 10 14 and 16
Layout and Lettering: Roll No. 15 only.
No candidate has failed in two subjects.

NATIONAL DIPLOMA IN PAINTING:

First Class: Roll No. 20 only
Second Class: Roll No. 21 only.
Failed in one subject only:
Lite study: Roll Nos. 19 and 37.
No candidate has failed in two subjects.

NATIONAL DIPLOMA IN SCULPTURE:

The only candidate who appeared with Roll No. 22 passed in First Class.

NATIONAL DIPLOMA IN COMMERCIAL ART

First Class: Roll Nos. 24 25 26 27 28 and 56
Second Class: Roll No. 23 only.
Failed in one subject only:
Sessional work: Roll No. 29 only
No candidate has failed in two subjects.
The result of the candidate bearing Roll No. 30 is withheld.

CERTIFICATE COURSE IN APPLIED ART (APPLIED DESIGN)

The only candidate who appeared with Roll No. 31 is placed in pass Class.

DIPLOMA IN APPLIED ARTS (APPLIED DESIGN)

Honours: Roll No. 32 only.
Pass Class: Roll No. 33 only

CERTIFICATE COURSE IN DRAWING & MANUAL TEACHERS TRAINING (LOWER)

Pass Class: Roll Nos. 34 35 36 37 38 39 40 and 41
Failed in one subject only:
History of Art and Art Appreciation: Roll Nos. 42 only.
No candidate has failed in two subjects.

CERTIFICATE COURSE IN DRAWING AND MANUAL TEACHERS TRAINING (HIGHER)

Honours: Roll No. 54 only.
Pass Class: Roll Nos. 43 44 45 46 47 48 49 50 51 52 and 53
No candidate has failed in one or two subjects.
The candidates who are declared to have failed in one subject only are however, allowed to reappear for the subject at the subsequent examination(s).

ప్రతి చమురు గింజల ఉత్పత్తి హెచ్చింపునకు ప్రభుత్వ పథకం

లోక్‌సభలో మంత్రి షిండే ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (యు ఎన్ ఐ)

ప్రతి చమురు గింజల ఉత్పత్తిని నత్వరమే హెచ్చించే నిమిత్తం ప్రణాళికా రూపొందించినట్లు వ్యవసాయశాఖ సహాయ మంత్రి ఎ పి షిండే నేడు లోక్‌సభలో చెప్పారు.

ఎకరా వంటను పెంచడానికి ఆ పథకాలు తోడ్పడగలవని ఆయన చెప్పారు

1971-72వ సంవత్సరంలోనూ 1972-73వ సంవత్సరంలోనూ పంజాబ్, హర్యానా రాజస్థాన్, గుజరాత్ మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్, మైసూర్ తమిళనాడులలో ఆ కార్యక్రమం క్రింద 14 కోట్ల 74 లక్షల రూపాయలను హెచ్చించనున్నట్లు ఆయన చెప్పారు.

చమురు గింజల ఉత్పత్తి హెచ్చింపునకు తూడా కేంద్రం అర్థరూపాన వదకాలు అమలు జరపనున్నట్లు ఆయన చెప్పారు.

20 వేల టాక్టర్ల దిగుమతికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (యు.పి.ఐ)

ఇరవై వేల టాక్టర్లను దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వం నిర్ణయించినదని నేడు లోక్‌సభలో ఆహార వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ పి షిండే ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియచేసారు

సంప్రదాయ నాటక సంఘం ఏర్పాటు

హైదరాబాద్ మార్చ్ 10

భారతీయ సంప్రదాయ రంగస్థలం అధ్యక్షత్వంలో ఈ నెల 19వ తేదీనాడు సాయంత్రం 6-30 గంగటకు రవీంద్రభారతిలో శ్రీ కృష్ణ రాయబారం నాటకం ప్రదర్శనతో కె రమణారావు, పద్మశ్రీ పద్మనాభశర్మ, ఆచంట వెంకటరత్నం నాయుడు తదితరులు పాల్గొనే ఈ నాటక ప్రదర్శనకు బి. జి వి. శ్రీ బి. ఎస్ కల్యాణరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారు రవీంద్ర భారతి సభ్యుడు శ్రీ డి ఆర్ సుందరం కళాకారులను సత్కరిస్తారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర లాటరీ 18 వ డ్రా

అలీగఢ్ ఏప్రిల్ 10 (పి టి ఐ)

ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర లాటరీ 18 వ డ్రాలో ఢిల్లీలో విక్రయించిన ఆర్ ఆర్-814918 నెంబరు టికెట్టుకు ఐదులక్షల రూపాయల ప్రథమ బహుమతి లభించింది

సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌లో సీటి కొరత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్ ఏప్రిల్ 10

రైల్వే క్వార్టర్లలో నివసిస్తున్న రైల్వే ఉద్యోగులు నిత్య సంప్రదాయంగా తరిగా లేకపోవడాన పిల్లా పాపలతో ఇబ్బందులకు లోనవుతున్నారు. సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో కూడా నిరు లభించక ప్రయాణీకులు గమ్యస్థానాలలోని బోటర్లకు వెళ్లి సేవలందిస్తుంటున్నారు. సీటి కొరత నివారణకై మున్సిపాలిటీవారు సరఫరా చేస్తున్నట్లుగానే రైల్వే ప్రయాణీకుల సౌకర్యార్థం బారీలలో నీరు సరఫరా చేయడం మంచిది

పంపులద్వారా సీటి సరఫరాకు పిలవలసిన టెండర్లు కొరింగ్ కారుల ఇవ్వకానికి కొన్ని నిబంధనలను ఎంపిక చేసారు. రగుల సమయంలో ఈ ప్రాంతాలలో బస్తుల త్రిప్పుతారు.

కొత్త రకం వరి పంగడాలపై నేడు రేడియో గోష్ఠి

హైదరాబాద్, ఏప్రిల్ 10

ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంపొందించే నేపథ్యంలో ఐ ఇ టి.1991, ఐ ఇ టి 1039 జయ, ఐ ఆర్ 20, మహారి వంటి అధిక దిగుబడినిచ్చే కొత్త వరివంగడాలు ఉపయోగించడం ద్వారా నిశ్చయంగా దోహదం కలగుతుంది వచ్చే దాళవాంటం కాలంలో విస్తృత ప్రాంతంలో ఈ కొత్త వరి వంగడాలు ఉపయోగించనున్నారు అధిక దిగుబడినిచ్చే ఈ విత్తనాల ఉపయోగం గురించి ఈ నెల 11వ తేదీ రాత్రి 7-15 గంటలకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం "ఎ" నుండి గ్రామస్థుల రేడియోగోష్ఠి కార్యక్రమం ప్రసారం అవుతుంది ఈ కార్యక్రమం ఆకాశవాణి విజయవాడ కడప,విశాఖపట్టణం,కేంద్రాల నుండి కూడా వినవచ్చును.

అంకన్నగూడెం సాయుధ ఘర్షణలో ఒకరి మృతి

చెక్కుమందికి గాయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 10

పశ్చిమ గోదావరిజిల్లా, అంకన్నగూడెం గ్రామంలో ఇరువర్గాల మధ్య నిన్న జరిగిన సాయుధఘర్షణలో ఒకరు మృతి చెందారు పెక్కు మంది గాయపడారు

ఈ సందర్భంగా ఏలూరు పోలీసుస్టేషన్‌లో ఒక వర్గంపై మరోవర్గం కేసులు పెట్టినట్లు ఇక్కడి పోలీస్ ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది తెనుదర్యాప్తు చేస్తున్నారు

ఇద్దరు కారు దొంగలు అరెస్టు: తొమ్మిది కార్ల స్వాధీనం

హైదరాబాద్, ఏప్రిల్ 10 (పి. టి ఐ)

అంతర్రాష్ట్ర కార్ దొంగలు ఇద్దరిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు

ఇందుకనగరాలలో దొంగిలించిన తొమ్మిది ఆంబాసిడర్ కార్లను వారి నుండి స్వాధీనం చేసుకున్నారు

పోలీస్ కమిషనర్ శ్రీ అబ్దుస్‌సలామ్ కార్ విక్రేతలకు నేడీవివరాలు వెల్లడించారు 1970కి ముందునగరంలో కారుదొంగతనాలు లేవని, 1970 సంవత్సరంలో 19 కార్లు అపహరించ బడాయని 1971వ సంవత్సరంలో 27కారు అపహరింపబడినాయని వివరించారు పోలీసులు స్వాధీనం చేసుకున్న కార్లలో ఒకటి 1970లోను ఆరు 1971లోను. రెండు 1972లోను అపహరింపబడినవని ఆయన చెప్పారు ఈ కార్లలో కొందరికి సంబంధించిన ఒక కారును తుంగభద్రలోనూ. మిగిలిన ఆరు కారును ఆంధ్ర ప్రదేశ్‌లోను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు

కారును అపహరించ చర్యలకోసమూ, కొన్ని పార్టులను తొలగించి అమ్ముకోవడానికి దొంగిలించారని పోలీస్ కమిషనర్ చెప్పారు

సినిమా హాళ్లలోను లేదా గ్యారేజి సౌకర్యం లేని ఇళ్లలో నుండి యీ కార్ల దొంగతనం జరుగుతున్నదని సాధారణంగా సెలవుదినానికి ముందురోజు రాత్రి 1 గంట నుండి మూడు గంటల మధ్య కాలంలో యీ చోరీలు జరుగుతున్నాయని పోలీస్ కమిషనర్ చెప్పారు

హైదరాబాద్ నివాసి మహమ్మద్ అలీను, యినములకుదురు(విజయవాడ) నివాసి కృష్ణమూర్తిని పోలీసులు అరెస్టు చేసారు

ఇనస్పెక్టరు శ్రీ మాధవరెడ్డి, శ్రీ జయరుద్రన్ యీ తొమ్మిది కార్లను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు. మిగిలిన కార్లకోసం అన్వేషణ కొనసాగుతున్నది

రాజ్యసభలో వెల్లడి

670 జౌళిమిల్లులు పని చేస్తున్నట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (పి టి ఐ)

ఈ సంవత్సరం ఫిబ్రవరి అఖరునాటికి మన దేశంలో 670 జౌళిమిల్లులు పని చేస్తున్నాయని 93 మిల్లులు మూతపడి ఉన్నాయని, 16మిల్లులు పూర్తిగా పనికిరానిస్థితిలో ఉన్నాయని నేడు రాజ్యసభలో విదేశ వాణిజ్య శాఖమంత్రి ఎన్ సి ఛాటర్జి తెలిపారు

మూతపడిన 93 జౌళిమిల్లుల విషయమై దర్యాప్తు జరుగుతున్నదనీ వాటిని సమర్థం లేకుండా నడపడం సాధ్యమని తేలినప్పుడు ప్రభుత్వం వాటిని స్వాధీనంచేసుకొని నిర్వహిస్తుందని ఛాటర్జి వివరించారు

జౌళి పరిశ్రమ పునరుజ్జీవన ప్రభుత్వ విధానాన్ని వివరించుతూ, వరమాన ప్రణాళికలో అదనంగా 2కోటిల మంది కొత్తగా మంజూరుచేశారని ఆయన తెలిపారు

దాదాపు కాయి మహావీర్ పనిచేసే వస్త్రకు సమాధానమిస్తూ 1971 జనవరి అఖరి నాటికి వస్త్రాల మిల్లులలో రోజుకు సగటున 9 లక్షల 40 వేల మందిని పనికి పిలిచినట్లు 1961 లో రోజుకు సగటున 9 లక్షల 18వేల మందిని పనికి పిలిచినట్లు హాజరీపట్టికలలో తెలిసిందని ఎన్. ఛాటర్జి తెలిపారు 1971 లో సగటు రోజువారీ హాజరయిన కార్మికులు 7 లక్షల 16 వేలని 1961 లో 7 లక్షల 88 వేలని అయిన సూచించారు

1971 లో జౌళి మిల్లులలో 470 కోట్ల మీటర్ల వస్త్ర వస్త్రాలు ఉత్పత్తి అయినవని 1972లో 5896 కోటి మీటర్ల వస్త్ర ఉత్పత్తి అయినదనీ ఉత్పత్తి తగ్గడానికి కారణం పరిపాలనతగ్గడమే. కొన్ని మిల్లులు పెంచడానికి కృషి జరుగుతున్నదని, 1971-72లో ప్రతి ఉత్పత్తి మూతపడుతుం. కొన్ని అధిక ఇబ్బందులలో ఉండటమని ఆయన అన్నారు.

ప్రతిఉత్పత్తిని క్రితంసంవత్సరంతన్నా, ఏడులక్షల బేళ్లు అధికంగా ఉండగలదని అంచనా అని ఛాటర్జి తెలిపారు.

నిరుద్యోగుల సంఘ అధ్యక్షునికి ఉద్యోగం

(ఆంధ్రభూమి విలేకరి)
కరీంనగర్ ఏప్రిల్ 10

పోరాడుపాడు ప్రాజెక్టు కాల్వల పనికి సర్కిల్‌లో లాబర్ ఆఫీసర్‌గా ఉద్యోగం దొరికినందున జిల్లా నిరుద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ కె రాజమణి తన పదవికి రాజీనామా ఇచ్చినారు.

త్వరలోనే అర్హత కార్యదర్శి ఎన్నికలు జరుగగలవని అప్పటి వరకు శ్రీ మనోహర్ సంఘ బాధ్యతలను చూచుకొనగలరని ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసినారు.

మరియంపూర్‌లో వీరభద్రేశ్వర జాతర

హైదరాబాద్ ఏప్రిల్ 10

నారాయణఖేడ్ సమితి మరియంపూర్ గ్రామంలో ఇటీవల "వీర భద్రేశ్వర" జాతర జరిగింది.

ఈ సందర్భంగా ఏర్పాటయిన సభా రంగానికి నారాయణఖేడ్ సమితి అధ్యక్షుడు శ్రీ బాపురావ్‌దేశ్‌ముఖ్ అధ్యక్షత వహించారు విధాన పరిషత్ సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి ముఖ్యఅతిథి దేవాలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ వీరారెడ్డి పటేల్, న్యాయవాది శ్రీ శరణప్ప పటేల్ సర్పంచు శ్రీ గయనోబురావు తదితరులు పాల్గొన్నారు. కమరుద్దీన్ తదితరులు ప్రసంగించారు.

వ్యవసాయరంగంలో శాస్త్ర, సాంకేతిక సహకారానికి రష్యాతో ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (యు. ఎన్. ఐ.)

వ్యవసాయం, పశుపోషణరంగాలలో శాస్త్ర సాంకేతిక పరమైన విషయాలకు సంబంధించి ఇరుదేశాల మధ్య సహకారాన్ని అభివృద్ధి పరచుకోవడానికి ఒప్పందంపై భారత-సోవియట్ యూనియన్‌లు నేడు సంతకాలు చేశాయి.

కేంద్ర వ్యవసాయమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎ. పి. సింగ్, సోవియట్ వ్యవసాయశాఖ ఉపమంత్రి డాక్టర్ ఆర్. ఎన్ సిదాకోవ్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

విద్యార్థుల సమ్మెవల్ల కలకత్తా యూనివర్సిటీ నానివేత

కలకత్తా, ఏప్రిల్ 10 (యు.ఎన్ ఐ)

విద్యార్థులలో ఒకవర్గం యిచ్చిన సమ్మె పిలుపు ఫలితంగా కలకత్తా విశ్వవిద్యాలయాన్ని నేడు మూసివేశారు

గత సంవత్సరం జరిగిన బి ఎ బి ఎస్‌సి బి.కామ్ పరీక్షల రద్దుకు యూనివర్సిటీ అధికారులుగైకొన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్న కోర్కెపై ఒకతిరోధిరావ్ ఉద్యమం కోసం విద్యార్థులు సమ్మె పిలుపు ఇచ్చారు

కొన్ని కేంద్రాలలో విద్యార్థులు పెద్ద ఎత్తున అక్రమ పద్ధతులకు పాల్పడ్డారనే కారణంగా ఆకేంద్రాలకు సంబంధించినంత వరకు పరీక్షలను యూనివర్సిటీఅధికారులు రద్దు చేశారు ఆ నిర్ణయాన్ని తిరగదోడే ప్రసక్తి లేదని వైస్‌చాన్సలర్ డాక్టర్ ఎస్ ఎన్ సేన్ విలేకరులతో చెప్పారు

బంగ్లాదేశ్‌లో అత్యాచారాలకు కారకులను శిక్షించాలని పాక్ పత్రిక 'డాన్' వాదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్‌లో మానవ జాతిపట్ల జరిగిన మహాపరాధాలకు కారకులైన వారిని పిలాడణచని శిక్షించాలనే వాదాన్ని కరాచి నుండి వెలువడే "డాన్" పత్రిక సమర్థించినది.

పాకిస్తాన్ సైన్యంలోని పలువురు అధికారులు, యితర హోదాల సిబ్బంది యావత్తూ అతని మాట సమ్మెలు రెచ్చగొట్టిన కొదావేలాలకులో నే బంగ్లాదేశ్‌లో ఘోరాతి ఘోరమైన నేరాలు చేశారని పాకిస్తాన్ సైన్యం 1971 మార్చి 25వ తేదీ ప్రారంభంలో దమనకాండ పేరుతో కొనసాగిన "తిరుగుబాటు"ను అణచివేయాలనే ఉద్దేశంతో సైన్యం అమానుషంగా ప్రవర్తించినదని "డాన్" పత్రిక యిటీవల సంపాదకీయ వ్యాసంలో వ్రాసినది.

నిరాయుధులైన ప్రజలను అధిక సంఖ్యలో హత్య చేయడం గ్రామాలపై దాడులు మానభంగాలు దోపిడీలు, లూటీలు జరిగాయని ఆ పత్రిక ఒప్పుకున్నది ఇవన్నీ ఘోరమైన నేరాలు ఈ నేరాలకంతా కారకులు ఎవరో నిష్పాక్షికమైన రీతిలో దాన్ని నిర్ధయించి, దోషులను తగిన విధంగా శిక్షించాలని సంపాదకీయంలో కోరారు.

ప్రధాని తిరిగి ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 (పి టి ఐ)

మధ్యప్రదేశ్‌లో రెండు రోజుల పర్యటన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఉదయం రాజధానికి తిరిగి వచ్చారు

మధ్యప్రదేశ్ ఎన్నికల సభలో మీటింగులలోని కమనీయమైన ఆకర్షణలో గల ప్రముఖ నిర్మాణాన్ని మాతా ఆనందమయి గతరాత్రి ప్రధాని సందర్శించారు. వెళ్లారతో అవి కొడుకు శ్రీమతి సోనియాగాంధీ కూడా ఉన్నారు.

రేపు నగరంలో కొన్ని చోట్ల విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేత

హైదరాబాద్, ఏప్రిల్ 10

శేరిలింగంపల్లి, అమీర్‌పేటలోని కొన్ని పోలీసులు బాల్కంపేట, ఖైరతాబాద్ పాంతం, సంజీవరెడ్డినగర్ కాలనీ పాంతాలలో ఈ నెల 12 వ తేదీ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుచ్ఛక్తి సరఫరా ఉండదని రీజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ తెల్పుతున్నారు.

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె జయప్రకాశ్‌లాల్ అండ్ కంపెనీ
10.4.72

తెలంగాణ్ సన్నలు	94-00	100-00
తెలంగాణ్	76-00	84-00
పచ్చ	82-00	88-00
వడుపు	245-00	260-00
కందులు	100-00	115-00
ఎర్రకందులు సన్నవి	100-00	105-00
పెసలు	150-00	160-00
మినుములు	170-00	180-00
శనగలు	105-00	108-00
ఆలసందలు	68-00	70-00
గసగసాలు	110-00	135-00
ఆముదాలు	70-00	75-00
నువ్వులు	80-00	82-00
పత్తి తెల్ల	75-00	78-00
మిర్చి	250-00	320-00
పసుపు	100-00	150-00
పల్లీగడ	45-00	60-00
పల్లీగడ	18-00	23-00
గోధుమలు	85-00	110-00
తుమ్మలు	86-00	89-00
నువ్వులు	250-00	265-00
బలాతి పల్లీకాయ		
పిందవి	185-00	186-00
ఆముదాలు	114-00	115-00
పెద్ద కందిపప్పు	166-00	172-00
చిన్న కందిపప్పు	160-00	161-00
మినప పప్పు	268-00	282-00
పెసర పప్పు	210-00	225-00
శనగ పప్పు	130-00	132-00
పరిశనగ పప్పు	210-00	220-00
పనియాలు	140-00	175-00
బలాతికాయ	90-00	110-00
కోడి పొంకలు	180-00	140-00
పాత పొంకలు	165-00	175-00

14-4-72 శుక్రవారం
మధ్యాహ్నం 12-00కు విడుదల



వర్మఫిల్మ్స్ "బలిదాన్" [ఈస్ట్‌మన్‌కలర్]

మనోజ్‌కుమార్, సైరాబాను, దేవ్‌కుమార్, హీరాలాల్, బిందు

దర్శకత్వం: రవిటాండన్
సంగీతం: శంకర్ జైకిషన్

అశోక్ స్కైలైన్ ఆషా కల్పనా

శుక్ర, శని, ఆది 4 ఆటలు; 12-00, 3-30, 6-30, 9-30

మనోహర్ రోజూ 4 ఆటలు: 11-30, 2-30, 6-00, 9-30

అన్ని సినిమాల్లో రేపే అడ్వాన్సు బుకింగ్
ఉ: 11-00 నుండి 1-00 గంట వరకు

అశోక్, స్కైలైన్‌లలో 13-4-72 గురువారం రాత్రి 9-30కు వారాటి ప్రీమియర్ షో

లిబర్టీ-బాండేడ్

సావన్ ఫిల్మ్స్ రిలీజ్

సిమెంటు తయారీ దేశాభివృద్ధి చేస్తాము!



ఆంధ్రప్రదేశ్‌లో ఉద్భవించిన కృష్ణానదిపై 302 అడుగుల ఎత్తులో నాగార్జునసాగర్ అనికట్టు కట్టబడియున్నది. 22 లక్షల ఎకరముల బంజర భూములను సాగుచేయుటయే ఈ అనికట్టు నిర్మాణ లక్ష్యము! ఇది నిస్సందేహముగ భారతదేశ పురోభివృద్ధియొక్క మచ్చుతునక

బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ అనికట్టు నిర్మాణమునకు శాశ్వతమైన స్థిరత్వముకొరకు, ప్రత్యేకంగా కె.సి.పి. & దుర్గా సిమెంటు మాత్రమే ఉపయోగించబడినది

కె.సి.పి. & దుర్గా సిమెంటులో మీకు వలసిన గుణములు కలిగియున్నది. అంతేకాదు, ఇది గట్టిపడుట, బిటలు వారకుండుట, త్వరగ గట్టకట్టుట, చూడ చక్కని మేలురకపు చక్కదనమును కన్పింపజేయుట, మొదలగు గుణములను అత్యంత అధిక మోతాదులలో గల్గియున్నవి

అంతేకాదు ఈ కె.సి.పి దుర్గా సిమెంటుయొక్క ప్రత్యేకత దీని లేత రంగు ఏ విధమైన కళ్లకు బరగకుండ కాపాడుతుంది

కె.సి.పి. & దుర్గా సిమెంటు

తయారుచేయువారు:
ది ఆంధ్రాసిమెంటు కంపెనీ లిమిటెడ్.
సేల్స్ ఆఫీసు—విజయవాడ

ది కె.సి.పి.లిమిటెడ్,
38, మౌంటు రోడ్, మద్రాసు-6

SISTA'S-KCP-167TEL

10వ సంయుక్త వారం

రామ్ దయాల్స్ కారహా

ఈస్మన్‌కలర్

(పెద్దలకు మాత్రమే)

లత సంగీత్

6-15 6-15,9-30 2-30 6-00 9-30

ఎవర్‌షైన్ పిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్

కలున

11, 12 13 తారీఖులు

ఉదయం 11-30 గంటకు

తిండిపోతు రాముడు

తా॥ శివాజీ గణేశన్ కె ఆర్ విజయ, నంబియార్

బాలాజీ-ముషీరాబాద్

11 12 13 తారీఖులు

ఉదయం 11-00 గం.

మొదటిసారి ఉదయం ఆటలు

'స్వర్గం'

(ఈస్మన్ కలర్)

తా: శివాజీ గణేశన్ కె ఆర్ విజయ రాజశ్రీ, విజయలలిత ముత్తురామన్,నాగేష్

సుదర్శన్

ఎయిర్ కూలర్

11 12, 13తారీఖులు

ఉదయం 11-30 గంటలకు

మొదటిసారి ఉదయం ఆటలు

"మరో ప్రపంచం"

కొత్త పాటలు

తా. ఎ నాగేశ్వరరావు గుమ్మడి, సావిత్రి జమున సూర్యకాంతం

స్త్రీలకు ప్రత్యేక తరగతి రు 60 పైకలుడు

నేడే చూడండి

భార్యాబిడ్డలు

బాలాజీ చిత్రమందిర్

హైదరాబాద్

రోజూ 2-30, 6-00, 9-30

అశోక్-మెదక్

41వ సంయుక్త వారం

అమర్-చిల్కలగూడ

రోజూ 2-30, 6-00, 9-30

జగదీశ్-వనపర్తి

మలికార్జున-మూసీ

సరసంహ-నాగార్జునసాగర్

— ప్రత్యేకాకర్షణ —

త్రిపురనేని ప్రేమనగర్ శతదినోత్సవం

కారాగారం పొంగెతిన్ నివ్వెరల పొలోంటున్నచిత్రం పదర్ చలిలుదుచున్న

వి.యల్.డబ్ల్యుల సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 10

విలేజిలెవల్ వర్కర్లు అన్న పేరు సరిగా లేకపోవడమేగాక, ఆ పనిచేసే వారికికూడా నచ్చలేదు గనుక ఆ పేరును మార్చడం అవసరమని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ టి హయగ్రీవాచారి అన్నారు అంతే గాక వి యల్ డబ్ల్యుల ఉద్యోగ స్థితిగతులను మెరుగుపరచడం అవసరమనీ, ఇందు నిమిత్తం అవసరమైతే ఒక కమిటినికూడా నియమిస్తామని మంత్రి అన్నారు

శ్రీ హయగ్రీవాచారి ఈనెల 9వ తేదీ నాడు రాజేంద్రనగర్‌లోని వి యల్ డబ్ల్యుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించినప్పుడు కె. ది వార్షిక మహాసభలలో మాటాడుతూ పై విధంగా అన్నారు సభకు హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. లోకిరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ లోకిరెడ్డి తమ ప్రసంగంలో వి యల్ డబ్ల్యుల కోర్కెలు న్యాయమైన వనీ వాటిని కమిటీకి అప్పజెప్పవలసిన అవసరం లేకుండా మంత్రి మంజూరు చేయదగునని అన్నారు కమిటీలనగానే జాప్యం జరుగుతుందన్నారు.

శిక్షణ పొందిన ప్రిన్సిపాల్ శ్రీ సోమయాజులు వి.యల్ తమ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు

ఈ సందర్భంగా తెలంగాణా గ్రామసేవకుల సేవికల సంఘం తరపున ఒక మెమొరాండం సమర్పించారు దాని లో వి యల్ డబ్ల్యుల సర్వీసునియమాలలోచేయవలసిన మార్పుల గురించి. ఉద్యోగావకాశాల కల్పన గురించి డిజిగ్నేషన్ మార్పు గురించి ఎప్‌టి ఎను 25రూపాయలకు పెంచవలసిన అవసరాన్ని గురించి ఉన్నత శిక్షణ పొందిన వారికి నాలుగు అడ్వాన్స్ ఇన్ క్రిమెంటు ఇవ్వవలసిన అవసరాన్ని గురించి పేర్కొన్నారు సంఘాధ్యక్షుడు శ్రీ హనుమంతరెడ్డి తమ ప్రసంగంలో కూడా ఈ అంశాలను గురించి చెప్పారు

తెలంగాణా ఎన్ జి వొల సంఘాధ్యక్షుడు శ్రీ కె రామకృష్ణారెడ్డి సభలో మాట్లాడుతూ వి యల్ డబ్ల్యుల పేతనాల స్కేళ్ళు అసమానతలుగా ఉన్నాయన్నారు వారిలో అసంతృప్తిని తొలగించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

సభకార్యదర్శి శ్రీ జలాలుద్దీన్ మెమొరాండం పతిని మంత్రికి అందజేశారు శ్రీ మహబుబ్‌ఖాన్‌కూడా మాట్లాడారు

ఈసభకు వి.యల్ ఎలు ఎం.ఎల్ సీలు సమితి అధ్యక్షులు పట్టపురు హాజరైనారు

హాయ్ టెయినీ వి యల్ డబ్ల్యుల నాయకిడు శ్రీ షట్లారెడ్డి ధన్యవాదాలర్పించారు

1972-73 సంవత్సరానికి సంఘానికి దిగువవారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ జి హనుమంతరెడ్డి నిజామాబాద్ సహాయార్థకుడు శ్రీ ఎ కె. ముసిరుద్దిన్ (వరంగల్) కార్యదర్శి శ్రీ జలాలుద్దిన్ (నిజామాబాద్ అర్బనైజింగ్ కార్యదర్శి శ్రీ మురళీధరరెడ్డి (మెదక్) సంయుక్త కార్యదర్శులు శ్రీ వై. బి. వదుదాను (ఆదిలాబాద్) ఎ. కృష్ణారెడ్డి (మహబూబ్‌నగర్) కోశాధికారి శ్రీ భాస్కరరావు (హైదరాబాద్)

మంత్రికి విజ్ఞాపన పత్రం

రాష్ట్ర గ్రామసేవకుల, గ్రామసేవికల సంఘం కార్యదర్శి శ్రీ ఎమ్. అనంతరాములు ఇటీవల వ్యవసాయశాఖ మంత్రి శ్రీ టి హయగ్రీవాచారిని కలుసుకొని తమ సమస్యల పరిష్కారానికి గత సంవత్సరం జనవరిలో ప్రభుత్వ మిచ్చిన హామీలను అమలు జరపాలని కోరుతూ ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

విధాన పరిషత్ సభ్యుడు శ్రీ వి సుబ్బారావుకూడా ఈ సందర్భంగా మంత్రిని కలుసుకున్నారు

త్వరలో గ్రామసేవకుల, సేవికల సమస్యల పరిష్కారానికై తగు చర్యలు తీసుకుంటానని మంత్రి శ్రీ హయగ్రీవాచారి హామీ ఇచ్చారు.

ఇండొనేషియా జలాలలో ప్రవేశించిన జపాన్ పడవ స్వాధీనం

టోకియో ఏప్రిల్ 10 (ఎ పి)

ఇండొనేషియా జలాలలో ప్రవేశించిందనే ఆరోపణతో జపాన్ పడవల నొకదాన్ని ఇండొనేషియా గస్తీ నౌకలు స్వాధీనం చేసుకున్నాయి ఈ పడవలో 23 మంది జపానీయులు ఉన్నారు.

జాతీయనీటి గ్రిడ్‌పై జూలైలోగా సమితి నిపుణుల నివేదిక

న్యూఢిల్లి ఏప్రిల్ 10 (పి.టి.ఐ)

గంగా-కావేరీ నదీ జలాలను కలిపే పథకంపై ఐక్యరాజ్యసమితి నిపుణుల సంఘం నివేదిక జూలై నెలలో అందగలదని ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె ఎల్ రావు నేడు రాజ్యసభలో చెప్పారు.

జాతీయనీటి గ్రిడ్ ఏర్పాటులో ఇది తొలిదశ యీ పథకంవల్ల గుజరాత్ రాజస్థాన్ రాష్ట్రాలకు ప్రయోజనం ఉంటుంది.

భీమగల్ సమితి ఉపాధ్యాయ సంఘం

భీమగల్, ఏప్రిల్ 10

నిజామాబాదిజిల్లా, భీమగల్ సమితి ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు.

శ్రీయుతులు సి హెచ్ గంగాధరగౌడ్ (అధ్యక్షుడు) గోపాలరెడ్డి (ఉపాధ్యక్షుడు) కె. రాజేశ్వర్ (కార్యదర్శి) పి రాజారెడ్డి (సంయుక్త కార్యదర్శి) ఎం. దేవయ్య (ఆర్థిక కార్యదర్శి) వి కృష్ణారావు, ఎస్. అంజయ్య (ఆర్థిక సమితి సభ్యులు)

నీల్ పీహాన్‌కు జర్నలిజమ్ అవార్డు

చికాగో ఏప్రిల్ 10 (ఎ పి)

న్యూయార్క్ టైమ్స్ పత్రికకు. ఆ పత్రిక విలేకరి నీల్ పీహాన్‌కు, జర్నలిజంలో విశిష్ట సేవకుగాను పిగ్మాలియన్ అవార్డు లభించినది.

రహస్య పెంటాగన్ పత్రాలను ప్రచురించి నందుకుగాను అయనకు ఆయన పత్రికకు యీ అవార్డు ఇచ్చినట్టు ప్రకటించారు పీహాన్ నుమారు ఒక సంవత్సరం పాటు వియత్నామ్‌లో పనిచేసిన అన తరం 1967లో టైమ్స్ వాషింగ్టన్ విలేకరిగా నియమితులైనారు

మనిలాలోని మరో బెంగాలీ ఉద్యోగి పాకిస్తాన్‌తోతెగతెంపులు

మనిలా, ఏప్రిల్ 10 (ఎ.పి)

ఇక్కడి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలోని బెంగాలీ ఉద్యోగి పాకిస్తాన్‌తో తెగతెంపులు చేసుకుని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖలో పనిచేయడానికై ఢాకావెళ్లనున్నట్టు బంగ్లాదేశ్ రాయబారి బర్మన్ పన్ని తెలిపారు.

స్టెనో గావరగా పనిచేస్తున్న ఆ ఉద్యోగి పేరు డెవిన్‌గోమ్స్ అని ఆయన తెలిపారు

ఆహార ధాన్యాలపై సబ్సిడీని తగ్గించ డానికి ప్రభుత్వ ప్రయత్నం

న్యూఢిల్లి ఏప్రిల్ 10(పి టి ఐ)

ఆహార ధాన్యాలధరల విధానం ఉత్పత్తిదారులు వినియోగదార్ల ప్రయోజనాల రక్షణకు అనుగుణంగా ఆహారధాన్యాలకు ఇచ్చే సబ్సిడీని తగ్గించడానికి ప్రయత్నం జరుగుతున్నట్టు నేడులోక్‌సభలో ఆహారవ్యవసాయ శాఖ సహాయ మంత్రి వి పి షిండేరావు అన్వర్ వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు

ఆహారధాన్యాల సేకరణధర క్వింటాల్ 76 రూపాయలు తగించి విక్రయధరను క్వింటాల్ 78రూపాయలు పెంచనిద సబ్సిడీని రద్దు చేయడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

1969-70లో ఆహారధాన్యాలపై 32 కోటి సబ్సిడీని బడ్జెటులో 1972-73లో సబ్సిడీని నూరుకోట్లకు పెంచామని షిండే తెలిపారు.

గోధుమ సేకరణ ధర తగ్గింపు సిఫారసుపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 (పిటిఐ)

గోధుమ సేకరణ ధర తగ్గించాలనే వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సిఫారసు పట్ల రాజ్యసభలో నేడు వందలకొద్దీ సభ్యులు తీవ్ర నిరసన అగహం ప్రకటించారు.

వ్యవసాయ నిపుణులు లేని ఆ కమిషన్ చేసిన సిఫార్సులు న్యాయవిరుద్ధంగా ఉన్నాయనీ వాటిని నిరాకరించాలనీ కొంతమంది కోరారు.

కమిషన్ సిఫార్సు చేసినట్టు ధర తగ్గిస్తే వామపక్ష పార్టీలన్నీ కలసి దేశవ్యాప్తంగా జాతీయోద్యమం జరుపుతామని శ్రీ మహావీర్‌త్యాగి (స్వతం) హెచ్చరించారు

కాంగ్రెస్‌కు చెందిన ఒక సభ్యుడు మాత్రం ఆ సిఫార్సును బలపరచారు ఉత్పత్తి హెచ్చించడం ద్వారా రైతు ఆదాయం పెంచుకోవాలి తప్ప ధరలు హెచ్చించడం ద్వారా మాత్రం కాదని ఆయన అన్నారు

రైతుకు గిట్టుబాటయే ధర. వినియోగదారుకు సరసమైన ధరలో ఆహార ధాన్యాలు లభింప చేయడమనే విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తున్నదని. ఈ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొనే వచ్చే పంట కాలంలో గోధుమ సేకరణ ధర నిర్ణయిస్తామనీ వ్యవసాయ శాఖ మంత్రి ఫకరుద్దీన్ అలీ అహ్మద్ చెప్పారు

ఈ ధర విషయంలో తుది నిర్ణయం తైకొనేటప్పుడు సభ్యుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొంటామని చెప్పారే తప్ప ఆయన ఎట్టి హామీ ఇవ్వలేదు

ఇతర ఉద్దేశ్యాలేవో పెట్టుకొని కమిషన్ ఆ సిఫార్సు చేసినదని కొంత మంది ఆరోపించారు దానిని మంత్రి పక్కుర్లీన్ ఖండించారు.

గోకాఫసల్‌వాడ యువజన సంఘం

కొడంగల్ ఏప్రిల్ 10

మహబూబ్‌నగర్ జిల్లా గోకాఫసల్‌వాడ గ్రామం యువజన సంఘము యొక్క ఎన్నికలు జరిగెను ఈకార్యవర్గములో శ్రీ మారుతిరావ్ అధ్యక్షుడు శ్రీ కె నారాయణరెడ్డి ఉపాధ్యక్షుడు శ్రీ రాంకృష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీ వెంకటయ్య, సహాయ కార్యదర్శి శ్రీ వెంకట్ స్వామి కోశాధికారిగాను ఏకగ్రీవంగా ఎన్నికైనారు సలహాదారుడుగా మాజీ సర్పంచ్ శ్రీ వెంకటరెడ్డి ఎన్నికైనారు

శాత్రాజుపల్లిలో అశోక యూత్ క్లబ్

తాళాజుపల్లి ఏప్రిల్ 10

వేములవాడ పంచాయితీసమితికి చెందిన శాత్రాజుపల్లి గ్రామయువజనులు ఇటీవల సర్పంచు కె లక్ష్మారెడ్డి అధ్యక్షతన సమావేశమై అశోక్ యూత్‌క్లబ్‌ను స్థాపించుకున్నారు ఈ దిగువ వారిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

అధ్యక్షులు శ్రీ కె రాధాకిషన్‌రెడ్డి ఉపాధ్యక్షులు శ్రీ ఎ రంధారెడ్డి. కార్యదర్శి శ్రీ కె గంగారెడ్డి సహాయ కార్యదర్శి శ్రీ కె స్వామిరెడ్డి కోశాధిపతి శ్రీ టి రాములు శ్రీకె నర్సింహారెడ్డి. శ్రీ కె వెంకటరెడ్డి. శ్రీజి మలారెడి శ్రీకె ఆదిరెడ్డి

బ్రేక్‌వాన్లు పగులగొట్టే అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

విజయవాడ ఏప్రిల్ 10 (యు ఎన్ ఐ)

పుదాస్-డిలీ ఎక్స్‌ప్రెస్ ట్రయిన్‌లో బ్రేక్ వాన్ వగులగొట్ట వస్తువుల అపహరించే అంతర్ రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన నలుగురిని నిన్న అరెస్టు చేసారు

ఈ ముఠా గత సంవత్సరంగా పనిచేస్తున్నదని వారు విజయవాడ, ఖమ్మంలో విక్రయించిన 33 వేల రూపాయల సరకును స్వాధీనం చేసుకున్నామని రైల్వే పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పవిత్రన్ చెప్పారు

ముసారాంబాగ్ యూత్ ఫెడరేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 10

ముసారాంబాగ్ యూత్ ఫెడరేషన్ ముసారాంబాగ్ ప్రాంతంలో ఈ క్రింది వారితో ఏర్పడినది

మహ్మద్ హుదల్‌ఖాదరీ అధ్యక్షుడు, తిప్పరమారావు ఉపాధ్యక్షులు మహ్మదీ అబుల్ సత్తార్ ప్రధాన కార్యదర్శి, హందు రంగారావు కార్యదర్శి సయ్యద్ అంజదుల్లా సంయుక్త కార్యదర్శి మహమ్మద్ రఫీ ఉద్దిన్ కోశాధికారి సలహాదారులుగా అమీన్ ఉద్దీన్ మహమ్మద్ హుదల్ జాసిత్ అరబైజింగ్ కార్యదర్శి మహమ్మద్‌అహమదలీ ఎన్నికైనారు

సాగర్-హైదరాబాద్

11, 12, 13 తారీఖులు

ఉదయం 11-00 గంటకు

మర్మయోగి

తా: ఎన్ టి. రామారావు కాంతారావు కృష్ణకుమారి లీలావతి గుమ్మడి

నేడే చూడండి

అలంకార్

సికిందరాబాద్

రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30

12వ సంయుక్త వారం

దర్శకత్వం. కె ఎస్ ఆర్ దాస్

రామకృష్ణ జ్యోతిలక్ష్మి హౌలిస్

విజయశ్రీ జయశ్రీ

దీపక్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు 2-30, 6-30,9-30

వి ఎస్ ఆర్ పిక్చర్స్ రిలీజ్

7వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు 2-30 6-00, 9-30

వసంత్ హైదరాబాద్ శ్రీనివాస్ సరంగల్

చిత్రాణి సికిందరాబాద్ ప్రభాత్ ఖమ్మం

సత్యరాజ్-మహబూబ్‌నగర్

నేడే చూడండి

సాగర్ హైదరాబాద్ అప్సర లాలీదర్వాజ

రీగల్ ఖైరతాబాద్ మినర్వా సికిందరాబాద్

రోజూ 3 ఆటలు 2-00, 6-15 9-30

తదుపరిమార్పు

లక్ష్మి వరంగల్ రమేష్ నిజామాబాద్

—శ్రీ శారద పిలిమ్స్ రిలీజ్

రంగాత్

11, 12, 13 తారీఖులు

ఉదయం 10-30 గంటకు

"వరలక్ష్మి వ్రతం"

తా: కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల ఇ వి సరోజ

అప్సర-లాలీదర్వాజ

11, 12 13 తారీఖులు

ఉదయం 11-30 గంటలకు

మహామంత్రి తిమ్మరుసు

ఎన్. టి. రామారావు, విజయలక్ష్మి దేవిక, గుమ్మడి, బాలకృష్ణారెడ్డి, ఎస్ వరలక్ష్మి

13వ సంయుక్త వారం

ప్రభాత్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30

వెంకటేశ్వర-సంగారెడ్డి

ఆకాశవాణి

బుధవారం 12-4-1972

హైదరాబాద్-ఎ

405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 అంగములో వార్తలు 6-04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 లలితగీతి 6-40మాకి ముఖావతి 6-45 వాద్యసంగీతం 6-55 పాడి-పంట 7-02 అంగములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-15 తెలుగులో వార్తలు 7-15 కె.వి నారాయణ స్వామి 7-45 నగరవాణి 8-00 హిందీలో వార్తలు 8-10 అంగములో వార్తలు 8-20 జి. హనుమచ్ఛాస్త్రి; వయొలిన్ 9-00 ప్రసారసమాప్తి.

ప్రసారము 2

మ॥ 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠం 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 జె హనుమచ్ఛాస్త్రి; వయొలిన్ 1-30 మహిళా సమాజం 1-59 బాలావరణసూచన, 2-00 అంగములో వార్తలు 2-10 ప్రసారసమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 డి. పాండురంగరాజు వయొలిన్ 5-55 ప్రసార విశేషాలు 6-00 అంగములో వార్తలు 6-05 పాంతియ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 వ్యవసాయదారులకు 6-30 గ్రామసీమలు 7-00 అనగ అనగ; కథానిక 7-05 తెలుగులో వార్తలు 7-15 ఇలూవాకిలి 7-30 చిత్రసీమ 7-45 నాటక 8-15 కె వి నారాయణస్వామి 8-45 వాద్యసంగీతం; ఎస్. రమణి; వేణువు 8-45 హిందీలో వార్తలు (కడపమాత్రం) 9-00 అంగములో వార్తలు 9-15 చిత్రసీమ 9-30 జాతీయకార్యక్రమం ప్రసంగం (ఢిల్లినుండి రిలే) 9-45 మళ్ళీవిందాం 10-30 అనగనగ మన ప్రసారి సమాప్తి.

హైదరాబాద్-బి

217.4 M (1380 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం6-40ఈశ్వరా అల్లా తేరేనామ్ 7-00 హిందీలో వార్తలు 7-02 విరామ సంగీతం యువవాణి 7.05 హిందూస్థానీ సంగీతం 7-30 వేణి కార్యక్రమము 7-35 ఫిల్మిగానే 7-45 రేడియో కళాశాల8-10 కర్ణాటక సంగీతం 8-25 చిత్రసీమ 8-50 ఉర్దూలో వార్తలు 9-00 ఫిల్మిగానే 9-30 వర్షాసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 2-00 నిలయవిద్యాంసుడు: స్వరమండల 2-10 హిందీలో వార్తలు 2-20 ఫిల్మిగానే 2-30 శాస్త్రీయ సంగీత 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 యువవాణి హిందూస్థానీ సంగీతం 5-45 ఫిల్మిగానే 6-05 హిందీలో వార్తలు 6-10 పదంబ కార్యక్రమము (ఉర్దూ) 6-40 చర్చ 7-00 హిందీలో వార్తలు 7-02 నేటి కార్యక్రమం 7-05 హిందూస్థానీ సంగీతం 7-30 పలిపల్లు తెలుగులో పదంబ కార్యక్రమము 7-50 వివిధ కార్యక్రమాలు 8-00 హిందీలో వార్తలు 8-02 విరామ సంగీతం 8-05 కన్నడ కార్యక్రమము 8-35 పార్టి మెంటులో నేడు 8-45 హిందీలో వార్తలు 9-00 ఫిల్మిగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సైరంగ్ ఉర్దూలోకార్యక్రమం 10-30 అనగనగమన, ప్రసార సమాప్తి

రామభద్రస్తుతి కావ్యావిష్కరణ

సిద్దిపేట, ఏప్రిల్ 10

స్థానిక సాహితీ వికాసమండలి ప్రచురించిన శ్రీ శేషనారాయణ రచించిన "రామభద్రస్తుతి" అను కావ్యము, శ్రీ చలా అక్కయ్య రచించిన "శ్రీ శతకము" అను కావ్యము నిన్న గీతాలపనంలో జరిగిన ఒక సభలో ఆవిష్కరించారు తొలుత మండలి కార్యదర్శి శ్రీ వి వి బ్రహ్మయ్య స్వాగతం పలికారు సభకు వికాసమండలి అధ్యక్షుడు శ్రీ వేముగంటి నరసింహాచార్యులుఅధ్యక్షత వహించారు వరంగల్ సంస్కృతాంధ్ర కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వేంకటాచార్యులు కావ్యాలను ఆవిష్కరిస్తూ ఆధునిక కవులు సమాజమును చక్కదిద్దేకావ్యాలను వ్రాయాలని వక్కాణించారు

శ్రీ డి. నరసింహాచార్యులు రామభద్రస్తుతి కావ్యమును పరిచయంచేస్తూ దానిలోని విశేషాలను వివరించారు శ్రీ అవధాని నరసింహరామశర్మ శ్రీ శతకమునుగూర్చి ప్రసంగించారు.కవులు తమ కావ్యములలోని పద్యాలను గానం చేశారు.

శ్రీ నరసింహాచార్యులు ప్రస్తుత కవుల వ్రతిభావిశేషములనుగూర్చి కావ్యములలోని అందచందాలను గూర్చి విశదీకరించారు

వికాస మండలి పదాన కవులకు శ్రీ వేంకటాచార్యులకు నూతన వస్త్రములతో సన్మానము చేసారు.

Printed by K. R. Pattabhiram B.A for the Proprietor of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E., Editor Gora Sastry

ఉట్నూరు సమితిలో నూటికినూరుపాళ్ళు పన్నుల వసూలు

(ఆంధ్రభూమి విలేకరి)

ఉట్నూరు, ఏప్రిల్ 10

ఆదిలాబాద్‌జిల్లా ఉట్నూరు సమితిలో నూటికినూరుపాళ్ళు పన్నులవసూలుచేసారు ఈ ప్రాంతంలోని గిరిజనుల ప్రతినంవత్సరంకూడా నిర్ణీత గడువులోగా పన్నులు చెల్లిస్తూ వచ్చిన ప్రాంతమదాయాన్ని ఈ సంవత్సరంకూడా కాపాడారు

17న సిర్పూరులో లక్ష్మీవేంకటేశ్వర విగ్రహ ప్రతిష్ఠ

సిర్పూర్ కాగజ్‌నగర్ ఏప్రిల్ 10

జగద్గురు శ్రీశంకరాచార్య ఆశీస్సులతో కుటిపల ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ కాగజ్‌నగర్‌లో భక్తులందరూ చందాలు పోగుచేసి రైల్వేస్టేషన్ వెనుకనున్న ఆర్ ఆర్ వొ కాలనీలో నిర్మించిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర దేవాలయంలో ఈ నెల 17న అధిక వైశాఖ శుక్లచతుర్థి సోమవారం ఉదయం 9-05 గంటల నుండి 9-50 గంటల వరకూ రోహిణి నక్షత్రయుక్త వృషభ లగ్నమున మహాసంప్రోక్షణ కార్యక్రమం జరుగుతుందని భక్తులెల్లరూ ఈ ఉత్సవాన్ని సందర్శించవచ్చునని దేవాలయ కమిటి అధ్యక్షుడు శ్రీ ఎస్ జగన్నాథన్ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు

కార్యక్రమాలు

ఈనెల 16న - వేదారంభం, అంకురార్పణం. 16న యాగశాల పూజాహోమం, ధాన్యాధివాసం అధిలాభాసంహోమం. శయనాధివాసం 17న శాంతి హోమం పూర్ణాహుతి, మహాసంప్రోక్షణం, అన్నదానం.